## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :128 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, మంగళవారం.01.04.2025 పేజీలు :8, వెల : రూ.4


## ఏపీ సర్కార్ కీలక ప్రకటన.. ఆ 51 మండలాలు..




అమరావతి, పలనాడు జ్యోతి : గత ఏడాది ఏపీలో సాధారణ స్థాయిలో కూడా వర్షాలు పడలేదు.. అయితే గత జగన్ ప్రభుత్వం మాత్రం కరువు మండలాలను ప్రకటించడంలో నిర్లక్ష్యం చేసింది. మొక్కుబడిగా కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకుంది. రైతుల ఇబ్బందులను, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

ఆ నివేదిక ఆధారంగా..

ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

## 10 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు - లోకేశ్



అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. గత 10 నెలల్లో రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఆర్థిక, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో కొత్త హోటల్, ఆఫీస్ టవర్ నిర్మాణానికి ఆయన తల్లి నారా భువనేశ్వరి తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

గత పాలకుల విధ్వంసక విధానం - లోకేశ్ విమర్శలు

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, గత పాలకులు తమ విధ్వంసక విధానాల వల్ల వ్యాపార వాతావరణానికి తీవ్ర నష్టం కలిగించారని లోకేశ్ ఆరోపించారు. పెట్టుబడిదారులను ఆకర్షించాల్సిన సమయంలో, అనేక కంపెనీలను రాష్ట్రం నుండి వెళ్లిపోనిచేశారని వ్యాఖ్యానించారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం పారిశ్రామిక వృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, కొత్త కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తోందని అన్నారు.

విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి

విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ వెల్లడించారు. ఈ దిశగా ఇప్పటికే అనేక కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, తద్వారా రాబోయే ఐదేళ్లలో 5 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌లు పూర్తయితే, ఏపీ ఐటీ రంగంలో అగ్రగామిగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పెట్టుబడులు - అభివృద్ధికి బలమైన అడుగు

ఏపీకి పెద్ద మొత్తంలో పెట్టుబడులు రాకతో రాష్ట్ర అభివృద్ధికి మంచి అవకాశాలు ఏర్పడ్డాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ఉదారంగా విధానాలు అమలు చేస్తోందని, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెద్ద పెద్ద కంపెనీలు, హోటల్స్, ఐటీ ఫార్క్స్ ఏర్పడటం వల్ల రాష్ట్రం ఆర్థికంగా మరింత పురోగమిస్తుందని అన్నారు.

## అణు ఒప్పందాలపై ట్రంప్ వార్నింగ్ - మిసైల్స్ తో ఇరాన్ రెడీ

**ఇరు దేశాల మధ్య అణు సంఘర్షణలు**
**ఇరాన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయొద్దు**
**గన్‌పౌడర్ డిపోలో నిప్పురవ్వగా మారుతాం**
**హెచ్చరించిన ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఖలీబాఫ్**
**అమెరికా స్థావరాలను ధ్వంసం చేసేందుకు క్షిపణులు**
**వివరాలు బయటపెట్టిన పలు మీడియా కథనాలు**
**చెప్పినట్టు వినకుంటే బాంబు దాడులు చేస్తాం**
**సీరియస్‌గా హెచ్చరించిన అమెరికా ప్రెసిడెంట్**




సెంట్రల్ డెస్క్ ,పలనాడు జ్యోతి : అణ్వాయుధాల అభివృద్ధి విషయంలో ఇరాన్-అమెరికా మధ్య మళ్లీ ఉద్రిక్తతలు రాజుకున్నాయి. అణు ఒప్పందానికి అంగీకరించకపోతే టెహ్రాన్‌లో బాంబుల వర్షం కురిపిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ ధీటుగా స్పందించింది. అమెరికా స్థావరాలపై దాడులు చేయడానికి తమ క్షిపణులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. వైమానిక దాడులకు చిక్కకుండా భూగర్భ సౌకర్యాలలో ఉంచిన లాంఛర్లలో క్షిపణులు లోడ్ చేసి ఉంచినట్లు ది టెహ్రాన్ టైమ్స్ ప్రచురించింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే అమెరికా సంబంధిత ప్రాంతాలపై దాడులు చేసేందుకు వాటిని ఉపయోగించనున్నట్లు ఆ కథనం పేర్కొంది.

అమెరికా ఓవరాక్షన్ ఆపాలి..

మరోవైపు అమెరికా సైనిక చర్య విస్తృత సంఘర్షణకు దారితీస్తుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగర్ ఖలీబాఫ్ అన్నారు. ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తే, అది గన్‌పౌడర్ డిపోలో నిప్పురవ్వగా మారుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా మధ్యప్రాచ్యంలో అమెరికా స్థావరాలను ధ్వంసం చేసే సామర్థ్యం ఉన్న క్షిపణులను ఉంచిన సొరంగాలను ది ఇరాన్ అబ్జర్వర్ సంస్థ పోస్టు చేసింది.

ఒప్పుకోకుంటే టెహ్రాన్‌పై దాడులు..

అణు ఒప్పందం విషయంలో అగ్రరాజ్యం ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తెలిపారు. ఈ విషయంలో ప్రత్యక్షంగా కాకుండా, పరోక్ష మార్గంలో చర్చలు జరిపేందుకు సిద్ధమని చెప్పారు. దీనిపై స్పందించిన ట్రంప్, అణుఒప్పందానికి అంగీకరించకుంటే టెహ్రాన్‌పై కఠిన ఆంక్షలు సహా సైనిక చర్య తీసుకునేందుకు ఉపేక్షించబోమని వ్యాఖ్యానించారు. దీనిపై ట్రంప్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ టెహ్రాన్‌పై బెదిరింపులకు దిగారు. ఒకవేళ అణుఒప్పందం కుదుర్చుకునేందుకు టెహ్రాన్ నిరాకరిస్తే బాంబు దాడులు తప్పవని తెలిపారు. ఆ దేశంపై మునుపెన్నడూ ఎరుగని రీతిలో ఇవి జరుగుతాయయని హెచ్చరించారు. టెహ్రాన్‌పై కఠిన ఆంక్షలు తీసుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, ఇరాన్‌తో పరోక్ష చర్చలకు అంగీకరిస్తారా? లేదా అనేదానిపై మాత్రం ట్రంప్ స్పష్టతనివ్వలేదు.

పరోక్ష చర్చలు విఫలం..

లకాగా, ట్రంప్ మొదటి హయాంలో ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి అనేక ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు.

## హైదరాబాద్-విజయవాడ హైవే పై టోల్ ట్యాక్స్ తగ్గింపు

విజయవాడ :పలనాడు జ్యోతి: హైదరాబాద్-విజయవాడ హైవే మార్గంలో ప్రయాణించేవారికి ఎన్‌హెచ్‌ఏఐ శుభవార్త చెప్పింది. టోల్ ట్యాక్స్‌ను భారీగా తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా సరే.. పండుగల వేళ సొంత ఊర్లకు వెళ్లాలనుకునే వారిని టోల్ ట్యాక్స్‌లు భయపెడుతుంటాయి. ఇబ్బడిముబ్బడిగా టోల్ రుసుములు వసూలు చేస్తూ.. ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ప్రయాణాలు చేయాలంటే టోల్ ట్యాక్స్ మరో అదనపు భారంగా మారింది. టోల్ ట్యాక్స్‌లను భరించలేక కొందరు ప్రయాణాలు కూడా వాయిదా వేసుకుంటున్నారు. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టోల్ ట్యాక్స్‌లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్ ట్యాక్స్ ఏప్రిల్ 1, మంగళవారం తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్ - విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది.

## సన్ రైజర్స్ కు హెచ్ సి ఎ వేధింపులు విచారణకు రేవంత్ ఆదేశం




హైదరాబాద్, పలనాడు జ్యోతి : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎస్ ఆర్ హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై సీరియస్ అయ్యారు. ఈ అంశంపై ఇప్పటికే వివరాలు సేకరించిన సీఎం . దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డిజి కొత్తకోటను ప్రభుత్వం కోరింది. దర్యాప్తు తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు.

ఇదిలా ఉండగా.. 'పన్నెండేళ్లుగా హెచ్‌సీఏ తో కలిసి పనిచేస్తున్నాం.. కానీ, గత రెండు సీజన్ల నుంచి తమకు చాలా వేధింపులు ఎదురవుతున్నాయి. ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరిగే సమయంలో హెచ్‌సీఏకు 10శాతం (3900) కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నాం.. 50సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా ఇస్తున్నాం. కానీ, ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమే అని పేర్కొంటూ, అదనంగా మరో బాక్స్‌లో 20 టికెట్లు కేటాయించాలని అడిగారు. దీనిపై తర్వాత మాట్లాడుకుందామని చెప్పినా వినడం లేదు. టికెట్లు ఇస్తేగానీ బాక్స్‌లు తెరవమంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించడం మా వల్ల కాదు.. హైదరాబాద్ నుంచి వెళ్లిపోతాం' అంటూ ఇటీవల సన్ రైజర్స్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ లేఖ విడుదల చేశారు. తాజాగా దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు.


## చంద్రబాబు ఆలోచనలు అద్భుతం - ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు

### అరకు కాఫీ కేఫ్‌లు విస్తరిస్తున్న తీరు బాగుంది
### పారిస్‌లో అరకు కాఫీ స్టాల్‌పై ట్వీట్ చేసిన బిజినెస్‌మన్




న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరు బాగుందని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, ఇండియాలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు పేర్కొన్నారు. పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ ఒక వీడియోను షేర్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు మేడ్ ఇన్ ఏపీ ఉత్పత్తి చేరడం, వరల్డ్‌వైడ్‌గా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ప్రార్థనలు చేస్తూనే 700 మంది సమాధి- మయన్మార్ లో పెను విషాదం




మయన్మార్,పలనాడు జ్యోతి : గతవారం మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ప్రకంపనల ధాటికి మయన్మార్‌లో భారీగా ప్రాణనష్టం సంభవించింది. తాజాగా ఈ భూవిలయానికి సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రంజాన్ శుక్రవారం వేళ ముస్లింలు ప్రార్థనలు చేస్తుండగా ఈ విపత్తు చోటుచేసుకోవడం వల్ల దేశవ్యాప్తంగా 700 మంది శిథిలాల కింద సజీవ సమాధి అయినట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి ముస్లిం ఆర్గనైజేషన్ సోమవారం వివరాలు వెల్లడించింది.

మయన్మార్‌లోని రెండో పెద్ద నగరమైన మాండలేలో గత శుక్రవారం 7.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీంతో నగర వ్యాప్తంగా వందల సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ప్రకంపనల ధాటికి 60 మసీదులు తీవ్రంగా ధ్వంసమయ్యాయని స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్‌వర్క్ కమిటీ సభ్యుడు టున్ కీ వెల్లడించారు. మధ్యాహ్నం సమయంలో ప్రార్థనలు చేస్తుండగా ఈ విపత్తు రావడం వల్ల శిథిలాల కిందే 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అయితే, వీరి మరణాలను మయన్మార్ మిలిటరీ ప్రభుత్వం వెల్లడించిన మృతుల సంఖ్యలో చేర్చారా లేదా? అనేదానిపై స్పష్టత లేదు.

300 మంది ఎక్కడ?

పెను విపత్తు కారణంగా మయన్మార్‌లో మృతుల సంఖ్య ఇప్పటికే 1700 దాటినట్లు మిలిటరీ ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. మరో 3400 మంది గాయపడగా, 300 మందికి పైగా ఆచూకీ ఇంకా తెలియరాలేదు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఇప్పటికే అంతర్యుద్ధంతో కకావికలమైన మయన్మార్‌ను భూవిలయం మరింత కుదిపేసింది. ప్రకపంనల కారణంగా కమ్యూనికేషన్ వ్యవస్థ తెగిపోవడం, రహదారులు, వంతెనలు దెబ్బతినడం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని స్థానిక అధికారులు వెల్లడించారు. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటం వల్ల దుర్గంధం వెలువడుతోంది.

## కార్యకర్తలు అలకలు మానాలి : మంత్రి లోకేష్



యలమంచిలి :పలనాడు జ్యోతి: టిడిపి కార్యకర్తలకు ప్రమాదబీమా మరింత పెంచుతున్నామని, కార్యకర్తలు అలకలను మానాలి అని మంత్రి లోకేష్ తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కార్యకర్తలు చిన్న చిన్న విషయాలకు కూడా అలుగుతున్నారని, చిన్నపాటి మనస్పర్థలు వచ్చాయని అలగడం సరికాదని అన్నారు. పార్టీ కార్యకర్తలు అలకలకు వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరారు. మొన్నటి ఎన్నికల్లో 58 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చామని, మరింత ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. చిన్న కుటుంబంలోనే గొడవలు ఉంటాయని, ఇంత పెద్ద పార్టీలో ఉండవా.. అని చెప్పారు. కార్యకర్తల సమస్యలు పరిష్కారం కాకుంటే ఇన్‌ఛార్జి మంత్రులను కలవాలని సూచించారు. గ్రామంలోని చిన్న సమస్యలు కూడా తనకు తీసుకొచ్చి ఇస్తున్నారని అసహనాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్థాయి సమస్యలను తహశీల్దార్, వీఆర్‌వోలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలు సొంతకాళ్లపై నిలబడాలని చంద్రబాబు అంటారు . వారికి ఉపాధి కల్పించాలని నిత్యం చెబుతుంటారు . అని తెలిపారు. వైసిపి పాలనలో తమను అడుగడుగునా అడ్డుకున్నారనీ, అందరు నేతలు, కార్యకర్తలు కూటమి ధర్మం పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలుగువాళ్లు నెంబర్‌వన్‌గా ఉండాలనేదే తమ లక్ష్యం అని లోకేష్ ప్రసంగించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.01.04.2025

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఒంటిమిట్ట – ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



అమరావతి, పలనాడు జ్యోతి : ఒంటిమిట్టలోని కోదండరామ ఆలయంలో ఏప్రిల్ 5 నుంచి 15 వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 11న సీతారాముల కళ్యాణ మహోత్సం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ జీవీ అశోక్కుమార్ పరిశీలించారు. ఉత్సవాల ఏర్పాట్లు, అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, చేపట్టాల్సిన పనులపై వారు చర్చించారు.

అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీసు, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులకు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాలకు, స్వామివారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, కల్యాణ తలంబ్రాల ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.

భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్లు ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుంచి బయటకు వచ్చేలా ఎమర్జెన్సీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను కలెటక్టర్ ఆదేశించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద పెండింగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. బాకారాపేటలో ప్రవేశ నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని శ్రీధర్ సూచించారు.

"కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నాం. ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించాం. భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, కల్యాణ తలంబ్రాల ప్యాకెట్లను పంపిణీ చేయనున్నాం. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. " – చెరుకూరి శ్రీధర్, వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్

బ్రహ్మోత్సవాల సందర్భంగా దాదాపు 2000ల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ జీవీ అశోక్కుమార్ పేర్కొన్నారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రణాళికలు చేపడుతున్నట్లు చెప్పారు. కల్యాణ వేదిక ప్రాంతానికి సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారని దానికి తగ్గట్లుగా పనులను చేపట్టనున్నట్లు వివరించారు.

మరోవైపు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వచ్చే ఏప్రిల్ 11 రాత్రి నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి 150 కిలోలు ముత్యాలను తెప్పించాలని టీటీడీ ఉన్నతాధికారులు ఇటీవలే ఉత్తర్వులు జారీ చేశారు. దాతల సహకారంతో కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జానకీరాముల పరిణయ వేడుకలను తిలకించడానికి తరలి రానున్న భక్తులకు స్వామి వారి తలంబ్రాలను ఉచితంగా పంపిణీ చేయడానికి 1.50 లక్షల ప్యాకెట్లను సిద్ధం చేయనున్నారు.

తలంబ్రాల తయారీకి బియ్యం 30 క్వింటాళ్లు, నెయ్యి 40 కిలోలు, కుంకుమ 20 బస్తాలు, పసుపు 20 మూటెలు (బస్తా 25 కిలోలు), కంకణాలు 1.50 లక్షలు అవసరమని అంచనా వేశారు. తలంబ్రాలు ప్యాకెట్లతోపాటు తిరుమల శ్రీవారి చిన్న లడ్డూలు (25 గ్రాములు) రెండు ప్రత్యేక సంచిలో పెట్టి కల్యాణ వేదిక ప్రాంగణంలోకి ప్రవేశించే సమయంలోనే ముందస్తుగా సందర్శకులకు అందజేసేలా ప్రణాళికను రూపొందించారు. ఇందుకోసం ప్రత్యేక పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

# ప్రాణత్యాగానికైనా సిద్ధమే : ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ



కోల్‌కతా,పలనాడు జ్యోతి : బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారంనాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు.

బీజేపీపై మండిపాటు

బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు.

"మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజంగురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు కలిపాయి. మేముఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడాసిద్ధం.మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం" అని మమత పేర్కొన్నారు.

# వచ్చే ఏడాది సరిగ్గా.. లక్ష్యం దిశగా ఆపరేషన్ కగార్



రాయ్‌పూర్,పలనాడు జ్యోతి : దేశంలో మావోయిస్టుల నిర్మూలనకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ ప్రాజెక్ట్ సత్ ఫలితాలను ఇస్తుంది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఆదివారం అంటే మార్చి 30వ తేదీన భారీగా అంటే 50 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అదికూడా ప్రధాని నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర పర్యటనకు వచ్చే కొద్ది గంటల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో భద్రత దళాల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపింది.

సరిగ్గా ఏడాది నాటికి..

వచ్చే ఏడాది అంటే 2025, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం ఈ ప్రాజెక్ట్ చేపట్టింది. అంటే ఈ రోజుకు ఇంకా 365 రోజులు ఉంది. అయితే ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల నిర్మూలన కోసం పోలీసులు, భద్రత బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకొంటున్నాయి. వీటిలో భారీగా మావోయిస్టులు మరణిస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఈ రోజు వరకు వందల సంఖ్యలో మావోయిస్టులు మరణించారు.

అలాగే పోలీసుల ఎదుట లొంగిపోతున్న మావోయిస్టుల సంఖ్య సైతం రోజు రోజుకు పెరుగుతోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రాబల్యం భారీగా తగ్గింది. అయితే ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులతోపాటు భద్రత దళాలు రంగంలోకి దిగి మావోయిస్టులను ఏరివేతను చేపట్టాయి. దీంతో ఒకే రోజు పలు ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకొంటున్నాయి. ఇక మావోయిస్టుల్లోని కీలక నేతలంతా ఛత్తీస్‌గఢ్‌లోనే ఆశ్రయం పొందుతున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో వారే లక్ష్యంగా కూబింగ్ సైతం నిర్వహిస్తున్నారు.

మహారాష్ట్ర సీఎం ఎదుట..

అదీకాక ఇటీవల మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో వీరంతా లొంగిపోయారు. వారిలో మావోయిస్టు అగ్రనేత కిషన్ జీ భార్య సైతం ఉన్న సంగతి తెలిసిందే.

అమిత్ షా వార్నింగ్

లొంగిపోవాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మరోసారి మావోయిస్టులకు సూచించారు. లేకుంటే వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి అదే తుది శాస్వంటూ వారికి హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. అదీకాక..కేంద్ర మంత్రి అమిత్ షా.. ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులతోనే కాకుండ.. మావోయిస్టుల వల్ల బాధితులుగా మారిన వారితో సైతం ఆయన వేర్వేరుగా సమాశమైన విషయం విధితమే.

అడవి నుంచి బయటకు

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై ఉక్కు పాదం మోపడంతో.. ఆశ్రయం పొందుతోన్న మావోయిస్టులంతా పట్టణ ప్రాంతాలకు తరలి వేళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంకోవైపు.. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో మావోయిస్టుల లొంగిపోవడం తప్ప మరో గత్యంతరం లేని పరిస్థితి నెలకొంది.

# యువత కోసం పవన్ కల్యాణ్ తపన.. ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయి..!



**యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారు..**

**ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయి..**

**విశాఖలో వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్..**


అమరావతి, పలనాడు జ్యోతి : యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారు.. ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని తెలిపారు మంత్రి నాదెండ్ల మనోహర్.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం –2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అదర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మండిపడ్డారు మంత్రి నాదెండ్ల మనోహర్.

# నామినేటెడ్ పోస్టుల భర్తీపై మరో సారి ఫోకస్.. వారికే అవకాశం..!

**నామినేటెడ్ పోస్టుల భర్తీపై మరోసారి సీఎం చంద్రబాబు ఫోకస్..**

**కూటమిలో ఉన్న పార్టీల నుంచి అభిప్రాయాల సేకరణ..**

**మూడు పార్టీల్లో కీలకంగా ఉన్న వారికి నామినేటెడ్ పదవులు..**




అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్ర ప్రదేశ్ లో నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ప్రస్తుతం పార్టీల్లో చర్చ జరుగుతోంది. ఎవరికి ఏ పదవులు వస్తాయి పార్టీకి కష్టపడినా వాళ్లకు పదవులు వస్తాయా లేదా అనే చర్చ గత కొన్ని రోజులుగా జరుగుతోంది. ఎందుకంటే సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుంటున్నారు.. ఎవరెవరికి నామినేటెడ్ పదవులు.. ఇవ్వాలి కార్యకర్తలు ఎవరు పార్టీకోసం సీరియస్ గా వర్క్ చేశారు అదేవిధంగా ద్వితీయ శ్రేణి నేతలు ఎవరున్నారు.. వీళు అందరి జాబితా కూడా చంద్రబాబు తెప్పించుకున్నారు.. ఇప్పటికే ఎమ్మెల్యేలు కొన్ని పేర్లను పంపించారు.. మరి కొంతమంది ఎమ్మెల్యేలు పంపించాల్సి ఉంది.. ఎమ్మెల్యేలు కూడా వెంటనే జాబితా పంపించాలని ముఖ్యమంత్రి చెప్తూనే ఉన్నారు. అయితే, ఇప్పటికే 47 మార్కెట్ కమిటీ చైర్మన్లను ప్రకటించింది టీడీపీ.. ఇందులో జనసేన కు సంబంధించి కూడా కొన్ని పేర్లు ఉన్నాయి.. త్వరలో మరికొన్ని పదవులు భర్తీ చేయడానికి రంగం సిద్ధమవుతోంది.

రాష్ట్రస్థాయిలో దేవాలయాలు పాలక మండళ్లు మరి కొన్ని కీలక సంస్థలకు చైర్మన్ల భర్తీ జరగనుంది. అదే విధంగా ఇతర పదవులకు సంబంధించి ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.. కూటమిలో ఉన్న పార్టీలుగా టీడీపీ, జనసేన, బీజేపీ నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు.. ఆ మూడు పార్టీల నుంచి కీలకంగా ఉన్న వారికి నామినేటెడ్ పదవులు రానున్నాయి.. ఆల్రెడీ.. జనసేన బీజేపీ ఇప్పటికే కొన్ని పేర్లు ఇచ్చింది.. వీటిని కూడా దృష్టిలో పెట్టుకుని టీడీపీ కొంచెం భారీ స్థాయిలో పదవులు ఇవ్వనుంది. ఈ రెండు పార్టీలు ఇచ్చిన అభ్యర్థులను దృష్టి లో పెట్టుకుని టీడీపీ రెండో దఫా నామినేటెడ్ పోస్టుల ప్రకటన చేయనుంది.. త్వరలోనే ఇంకో దాఫా ప్రకటనకు సిద్ధమవుతోంది.. ఇప్పటికే ప్రకటించిన 47 మార్కెట్ కమిటీల్లో సభ్యులు కూడా ఉన్నారు. వీటితోపాటు రాష్ట్రస్థాయి దేవాలయాలు పాలక మండళు, చైర్మన్ సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్లకు చైర్మన్లు ఇవన్నీ కూడా త్వరలోనే నామినేట్ కానున్నాయి.

నామినేటెడ్ పదవుల విషయంలో చంద్రబాబు కొద్దిగా సీరియస్ గానే ఉన్నారట.. ఎందుకంటే ఇతర పార్టీ నుంచి వచ్చిన వాళ్ళకి ప్రధానంగా వైసీపీ నుంచి వచ్చిన వాళ్ళ పేర్లు గనుక ఎమ్మెల్యే సిఫార్సు చేస్తే వాటిని వెంటనే పక్కన పెడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.. టీడీపీతో ఉండి టీడీపీ నమ్ముకుని ఉన్నవాళ్ళకే పదవులు ఇచ్చేలాగా ఎమ్మెల్యేలు పేర్లు పంపించాలని చెప్పడం జరిగింది.. అంతేగాని నిన్నగాక మొన్న పార్టీలో చేరిన వాళ్లు లేదా ఇతర పార్టీలతో రాసుకుని తిరిగిన వాళ్లకి దూరంగా పెట్టాలని కూడా చంద్రబాబు చెప్పారు.. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యేలు పేర్లు పంపడానికి కొంచెం ఆలస్యం అయినప్పటికీ.. ఆచి తూచి పంపిస్తున్నారు.. అవన్నీ దృష్టిలో పెట్టుకుని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లను ప్రకటించారు.. ఇక రెండో దఫాలో దేవాలయాల పాలకమండళ్లు.. రాష్ట్ర స్థాయి పోస్టులకు సంబంధించి ప్రకటన జరగనుంది.. బహుశా వచ్చేవారం ఈ ప్రకటన విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మరోసారి నోటీసులు



నెల్లూరు:పలనాడు జ్యోతి: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీసుల విచారణ రేపటికి వాయిదా పడింది. ఇవాళ కాకాణి.. విచారణకు హాజరుకాలేదు. దీంతో పోలీసులు.. హైదరాబాద్‌లోని కాకాణి నివాసానికి వెళ్లారు. అక్కడ కూడా లేకపోవడంతో కుటుంబసభ్యులకు నోటీసులు అందించారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మైనింగ్‌కు సంబంధించి అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మేరకు అందిన ఫిర్యాదుతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు అయింది. ఈ కేసులో కాకాణిని విచారించేందుకు నెల్లూరు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయనకు నోటీసులు ఇస్తున్నారు. నెల్లూరులోని ఆయన ఇంటికి వెళ్లిన పోలీసులు.. అక్కడ ఎవరూ లేకపోవడం, వాళ్ల ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉండటంతో గోడకు నోటీసులు అంటించారు. నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విచారణకు కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరుకాలేదు. దీంతో పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్ వెళ్లి నోటీసులు అందజేశారు.

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతులు ప్రారంభం



కాకినాడ : పలనాడు జ్యోతి: కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. అయితే, ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపిస్తున్నారు.. లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నామని..ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# ఇజ్రాయిల్ దాడిలో 80 మంది పాలస్తీనియన్లు మృతి



గాజా :పలనాడు జ్యోతి: గత 48 గంటల్లో గాజాపై ఇజ్రయిల్ సైన్యం జరిపిన దాడిలో కనీసం 80 మంది మృతి చెందారని గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. మరోవైపు దక్షిణ గాజాలో రఫా సమీపంలో ఇజ్రాయిల్ సైన్యం భూతల దాడులు జరిపింది. పాలస్తీనియన్ల వాహనాలపై కాల్పులు జరపగా పదుల సంఖ్యలో మృతి చెందారు. వారం రోజుల తర్వాత దాదాపు 15 మందిని పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీ (పిఆర్‌సిఎస్) తరపు ఎమర్జెన్సీ కార్మికులు స్వాధీనం చేసుకున్నారు.

# ప్యాసింజర్ రైలు భోగిలను పెంచాలి




అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 31 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన,పార్టీ కార్యాలయంలోసమావేశమైది.కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్లో నడుస్తున్న రైల్వే శాఖ రైలు యొక్క ప్యాసింజర్లు ఎక్స్‌ప్రెస్ బోగిలను పెంచాలని, కేవలం మూడు బోగీలు మాత్రమే రైల్వే శాఖ ఇస్తోందని,సాధారణ ప్రయాణికులకుసాదూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఇబ్బంది కలుగుతోందని, పండగలు, స్కూలు కాలేజీలు సెలవు దినాల్లో రైల్వేప్రయాణంచాలాఇబ్బందికరంగా ఉంటోంది, కేంద్ర రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రైల్వే శాఖ పై చిన్న సూపు చూస్తోందని, కేంద్ర రైల్వే బడ్జెట్ లో ఎప్పుడూ కూడా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్థానాన్ని చూపడం లేదని, గ్రామీణ ప్రాంతాల నుండి రైల్వే లేను ఉన్నప్పటికీ కూడా బోగిల తక్కువ ఉండటం వలన ప్రయాణ సౌకర్య ఆ సౌకర్యంగా ఉంటున్నాయని, రైల్వే బోగిల్లు జనరల్ కంపార్ట్మెంట్లో హిజ్రాల యొక్క వేధింపులు ఎక్కువగా పాసింజర్లపై ఉంటున్నాయిని, రైల్వే శాఖ వీటిని అరికట్ట బాధ్యత ఉన్నదని, ఇప్పటికైనా రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రైల్వే లైన్లో నడిచే ప్రధాన జోనాల్లో రైల్వే భోగిల్లుపెంచాలని, కోనసీమలో ఉన్నటువంటి కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పితాని బేబీ రావు, కొనుకు వెంకటేశ్వరరావు,సాధనాల రామకృష్ణ,గానుగుల సత్యనారాయణ, కెత సోమేశ్వరరావు,కుప్మే నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాముని విగ్రహ ప్రతిష్ట



పలనాడు జ్యోతి మార్చి 31 :కొత్తపేట మండలం ఏనుగుమహల్ లో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ కోదండరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొమరగిరిపట్నం శ్రీ సత్తమ్మ తల్లిని దర్శించుకున్న టిడిపి నేత మెట్ల రమణబాబు



అల్లవరం పలనాడు జ్యోతి మార్చి 31 :మండలంలో ని కొమ్మరగిరిపట్టణం, ఆకుల వారి వీధి లో వేంవేచి ఉన్న శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, పత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు మెట్ల రమణబాబు ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమం అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, శ్రీ సుబ్బాలమ్మ అభివృద్ధి కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు మరియు గ్రామ సభ్యులు కొమ్మూరి సత్తిబాబు,గునిశెట్టి రోహిణి కుమార్, ఆకుల చంటి, ఆకుల మామాజీ, సంగీతం తాతాజీ, గిడుగు భాస్కరరావు, ఆకుల మధు,ఆకుల రాము, నల్లా రాము, కుంపట్ల ఏడుకొండలు, ఆకుల బుల్లియ్య, కటికిరెడ్డి బాబి, ఆకుల అచ్చెయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తురిమెర్ల -దగదర్తి పైడేరు బ్రిడ్జి శంకుస్థాపన



కావలి పలనాడు జ్యోతి :కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశానుసారంలి తురిమెర్ల గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి 3 కోట్ల రూపాయలతో తురిమెర్ల -దగదర్తి పైడేరు బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమములో నీటి సంఘ అధ్యక్షులు అల్లం రాధయ్య ప్రతాప్ చెన్నూరు నీటి సంఘ అధ్యక్షులు పాపన మల్లికార్జున్ రెడ్డి చల్ల శ్రీహరి మిండా వెంకటేశ్వర్లు పందిళ్ళ సుధాకర్ గోపాల్ చంద్ర గట్టాల కొండయ్య మేకల శీనయ్య డేగ శీనయ్య చెంచు కృష్ణయ్య మబ్బు శ్రీనివాసులు తాళ్లూరు వెంకటేశ్వర్లు పిలం సుధాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం



అమరావతి పలనాడు జ్యోతి అమరావతి మెయిన్ రోడ్ లో గల శ్రీ కోదండ రామాలయంలో నూతనంగా ఎంపికైన సింగల్ ట్రస్ట్ చైర్మన్ పారేపల్లి నారాయణ ఆధ్వర్యంలో శ్రీ నాగేశ్వర శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించిన అనంతరం నాగేశ్వర శర్మకు ఆలయ కమిటీ వారు ఘనంగా దృశ్యాలువాతో సన్మానించారు .శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని వీక్షించేందుకు ఆర్యవైశ్య నాయకులు చేగు రాము పారేపల్లి రాధాకృష్ణ పులిపాటి కుమార్ పెండ్యాల శ్రీనివాసరావు ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు పారేపల్లి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగ భవాని అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



కావలి పలనాడు జ్యోతి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు,పట్టణ ప్రజలు.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. 50 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు వేపిస్తానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. కావలిని కనకపట్నం చేయడమే ధ్యేయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.. కావలి పట్టణంలో లత హాల్ సెంటర్లో శ్రీ గంగ భవాని అమ్మవారి తిరుణాళ్ళలో భాగంగా శ్రీ గంగ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు, పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ గంగ భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు.మోడీ,సీఎం చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్ ఆశీస్సులతో కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలు నా వెంట ఉన్నారన్న నమ్మకంతో చంద్రబాబు అడిగిన వనరులు అన్నీ సమకూరుస్తున్నారని అన్నారు.మీరు వేసిన ఓటు వృధా కాకుండా మంచి పాలన అందిస్తానని,కావలిని కాపు కాస్తానని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పెద్దపవని రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.అలాగే లతా హాల్ సెంటర్లో ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లకు శ్రీకారం చుట్టపోతున్నామని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు..ఉత్సవాల సమయంలో ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు వినోదాన్ని అందిస్తున్న శ్రీ గంగ భవాని ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ గంగా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,అమ్మవారి భక్తులు,టిడిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు..

# చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు




కావలి పలనాడు జ్యోతి.దగదర్తి మండలం, చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు అక్కడి వారితో సమావేశమయ్యారు. చెన్నూరు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీరితోపాటు నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నేతలు పందల రమణమ్మ, నిజాం అంకబాబు, సిహెచ్ సీనయ్య, మర్లపాటి కృష్ణయ్య, అద్దంకి రమణయ్య, గుంటూరు రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెన్నూరు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

# చిన్నపాలెం ఈద్గాలో రంజాన్ వేడుకలు

పరవాడ (అనకాపల్లి జిల్లా) :పలనాడు జ్యోతి: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గొల్లగుంట,చిన్నపాలెం, ఇస్లాంపేట, పెదపాలెం, దేవాడ, వాడచీపురుపల్లి, ఎన్టీపీసీ తదితర ప్రాంతాల్లో సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రావాడ పంచాయతీ పరిధిలో గొల్లగుంట గ్రామ ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ చేయుటకు చిన్నపాలెం ఈద్గాలో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు.

# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్

## కణితి మధు తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు,, లక్ష్మీపురం పంచాయతీలో 76,870, రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ,,

ఎటపాక మార్చ్ 31,( పలనాడు జ్యోతి) : ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి తండా గ్రామంలో బోడ లింగయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఇంటి పెద్ద గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ కారణంగా కాలు విరిగి కుటుంబం చాలా ఇబ్బందులకు గురైంది ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బోడా లింగయ్య లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీని సంప్రదించగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్‌కి తెలియజేసిన వెంటనే బోడ లింగయ్య వద్ద ఉన్నటువంటి ఆసుపత్రి బిల్లులు తమ వద్దకు తెప్పించుకొని ముఖ్యమంత్రి వద్దకి పంపించి నిరుపేద కుటుంబానికి చెందిన బోడ లింగయ్యకు సహాయం చేయాలని తెలియజేశారు వారు వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కు పంపించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మధు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం ప్రజలకి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీర్చడంలో ఎమ్మెల్యే ముందు ఉంటున్నారని లక్ష్మీపురం పంచాయతీ నుంచి ఏ సమస్యను తెలియజేసినప్పటికీ వెనువెంటనే స్పందిస్తూ సమస్య పరిష్కరిస్తున్నటువంటి ఎమ్మెల్యే



మిర్యాల శిరీష భాస్కర్‌కి లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీ తరఫునుంచి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి వెంకన్న, ఉండే రమేష్ , మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య,సూర్యం, తేజావత్ బిక్షం, గూగుల్ శ్రీను, చందు, వాసంశెట్టి రామకృష్ణ, మూర్రం నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభం




అమలాపురం పలనాడు జ్యోతి: మార్చి 31 :అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెం గ్రామంలో కీ"శే" శ్రీ పల్లపోతు బ్రహ్మానందంఆశీస్సులతో వారి మనుమడైన జైదీప్ గారు తన తల్లి తండ్రుల ప్రోత్సాహంతో మానవతా మూర్తులు- సేవాసంస్థ పేరుతో ఉగాది పర్వదినాన మానవతా మూర్తులు అధ్యక్షులు బోనం రాజు చేతులమీదుగా ప్రారంభించారు..తన కుటుంబ సభ్యులు మరియు బంధువుల సహకారంతో గత సంవత్సరం కూడా దాహార్తి తీర్చామని, రానున్న వేసవి కాలం గడిచే వరకు బాటసారుల దాహార్తి తీర్చేందుకు ప్రయత్నిస్తానని జైదీప్ తెలిపారు..ఈ కార్యక్రమంలో శ్రీ పల్లపోతు సత్యనారాయణమూర్తి, గిడుగు తాతాలు,వాకా



రాంబాబు,మెజీషియన్ రాజు, మిరియాల గణపతి, నక్కా శ్రీను మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు...

# సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాడ్యేషన్ డే వేడుకలు





పలనాడు జ్యోతి - విశాఖపట్నం - ఆగస్టు 31 :- విశాఖపట్నంలోని సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా గ్రాడ్యేషన్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం చిన్నారి గ్రాడ్యేట్లకు , వారి గర్వంతో నిండిన తల్లిదండ్రులకు, గురువులకు చిరస్మరణీయంగా నిలిచింది. ప్రీ-ప్రైమరీ విభాగానికి చెందిన కిండర్‌గార్టెన్ విద్యార్థులు నృత్యం, సంగీత ప్రదర్శనలతో తమ ప్రతిభను ఆవిష్కరించారు. వీరి ఆత్మవిశ్వాసం మరియు ప్రతిభను చూసి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి జి. భారతి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.ఎస్. శెట్టి, సమన్వయకర్తలు ఎం. శ్రీనివాస రావు, సుమ ప్రియా, అశ్విని హాజరై చిన్నారులకు గ్రాడ్యేషన్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో తల్లి తండ్రుల తరుపున సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన గ్రాడ్యేషన్ కార్యక్రమం విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంపొందించి చదువుల్లో ముందడుగు వేయడానికి దోహదపడుతుందన్నారు. సర్టిఫికేషన్ అందుకున్న చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమం, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో మరియు వారిని ప్రోత్సహించడంలో స్కూల్ అంకితభావాన్ని మరోసారి రుజువు చేసింది. ఈ కార్యక్రమం లో చిరంజీవులు వేదుల కార్తికేయ, జితేంద్ర, కలిదా,అశ్రీమాలు తమ యాంకరింగ్ తో తల్లిదండ్రులను,ఆహూతులను అలరించారు.

# ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు



పలనాడు జ్యోతి - పొన్నూరు: ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ తర్వాత పిరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్. ని షాన్. దగ్గరకి సందర్శించారు మౌలానా అల్తాఫ్ మురాదీ. రాష్ట్ర ఐ యు ఎం ఎల్ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఈదుల్ ఫితర్ సందర్భంగా హిందూ ముస్లింలకి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అల్తాఫ్ మురాదీ జండా చెట్టు ముజావర్ సేవకుడు ఖాదిం. సయ్యద్ జైనులబ్దిన్ మార్కెట్ పక్కన పి రానే పి గౌసే ఆజం దస్తగీర్ నీ షాన్ దగ్గర ప్రత్యేక



ప్రార్థనలు చేశారు ఉగాది ఈదుల్ ఫితర్ హిందువులకి క్రైస్తవులకి సిక్కులకి జైనులకు ప్రత్యేక ప్రార్థనలు పి రా అనే పేరు గౌసే ఆజం గౌస్యల్ ఆజం దస్తగీర్ నిషాన్ దగ్గర ప్రార్థనలు జరిపారు పొన్నూరు పట్టణ ప్రముఖ న్యూరాలజిస్ట్ ఫాతిమా హాస్పిటల్ డాక్టర్ నూరుల్లా ప్రత్యేకంగా కలిసి ఈద్ ముబారక్ తెలియపరిచారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# చెన్నూరు చెరువు గ్రామ కొలనుగా అభివృద్ధి



కావలి పలనాడు జ్యోతి కావలి నియోజకవర్గం దగదర్తి మండలం చెన్నూరు చెరువును గతంలో పైలెట్ ప్రాజెక్టు కింద 41 చెరువులను గ్రామ కొలనుగా అభివృద్ధికి నిధులను మంజూరు చేయడం జరిగింది గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు కాలయాపన చేయగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవతో గ్రామ కొలను అభివృద్ధికి ఇటీవల శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం విశేషం సోమవారం నుండి గ్రామ కొలను అభివృద్ధి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టడంతో ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు

# సింగరాయకొండ గోకరాజు పాపయ్య అన్నకు ఫలించిన టెలికం బోర్డు డైరెక్టర్ పదవి.



సింగరాయకొండ.(పలనాడు జ్యోతి).మార్చి 31 ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాజకీయ సీనియర్ నాయకుడు అన్ని వర్గాల ప్రజల సుపరిచితుడు మృదుస్వభావి స్నేహశీలి ప్రతి ఒక్కరిని కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా పేరుపేరునా ఎంతో ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ అందరిని కలుపుకొని స్నేహితుల లాగా కలిసిమెలిసి ముందుకు సాగిపోతూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమై అందరి హృదయాలను నిత్యం గెలుచుకుంటూ పలకరించే ప్రతి వ్యక్తిని మనస్ఫూర్తిగా చిరునవ్వుతో పలకరించుకుంటూ తన రాజకీయ ప్రజాప్రస్థానంలో మచ్చ లేకుండా నీతి నిజాయితీగా నిక్కచ్చిగా తాను అందరివా డై అందరిలో ఒకడిగా విశేష గుర్తింపు తెచ్చుకున్న అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు మచ్చలేని మహారాజు ఆయనే మీ మా మనందరి ప్రజా నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకొని నేటికీ ప్రకాశం జిల్లా టెలికం బోర్డు డైరెక్టర్గా నియమితులైన సింగరాయకొండ పట్టణానికి చెందిన పాపయ్య నాయుడు నియామకం పట్ల అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా పాపయ్య నాయుడుని ప్రతి ఒక్కరూ ఆయన పట్ల ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ల నియామకాల్లో భాగముగా ఒంగోలు పార్లమెంటు సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక చొరవతో పాపయ్య నాయుడు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సింగరాయకొండకు చెందిన గోకరాజు పాపయ్య నాయుడు ని ప్రకాశం జిల్లా టెలికం బోర్డు డైరెక్టర్గా నియమితులు గా ఈ పదవి రావడానికి సహకరించిన ఒంగోలు పార్లమెంటు సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గోకరాజు పాపయ్య మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ విషయం తెలుసుకున్న యావత్తు ప్రజానీకం గోకరాజు పాపయ్య పట్ల మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరు రాజకీయ పార్టీలకు అతీతంగా గోకరాజు పాపయ్య పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఆయన నియమకాన్ని గర్విస్తూ ఆయన స్నేహితులు అభిమానులు బంధువులు రాజకీయ నాయకులు ప్రతిఒక్కరు స్త్రీ పురుషుడు చిన్న పెద్ద తేడా లేకుండా గోకరాజు పాపయ్య ప్రకాశం జిల్లా టెలికాంబోర్డు డైరెక్టర్గా నియమితులైన శుభ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మరి ముఖ్యంగా ఈ పదవి రావడానికి సహకరించిన ఒంగోలు పార్లమెంటు సభ్యుడు శ్రీ మా గుంట శ్రీనివాస్ రెడ్డి గారికి అదేవిధంగా ప్రకాశం జిల్లా కొండపి తెలుగుదేశం పార్టీ హ్యాట్రిక్ వీర విధేయుడు డైనమిక్ లీడర్ అలుపెరగని రాజకీయ గెలుపు ధీరుడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు సచివాలయం వాలంటరీ వ్యవస్థ శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి గారికి పై ఇద్దరు రాజకీయ నాయకులకు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీలో ఉండే వివిధ హోదాల్లో పదవులు పొందిన టిడిపి ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి ప్రకాశం జిల్లా టెలికం బోర్డు డైరెక్టర్గా నియమితులైన గోకరాజు పాపయ్య ప్రత్యేకంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

# నల్లబ్యాడ్జీలతో రంజాన్



గుడ్లవల్లేరు (కృష్ణా):పలనాడు జ్యోతి: రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు సోమవారం నిర్వహించారు. కవుతరం, వేమవరం, అంగలూరు, సుబ్బి చెరువు, ఉలవలపూడి, పెంజెంద్ర, డోకిపర్రు, నాగవరం గ్రామాల్లోని మసీదుల వద్ద మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింల ఆస్తులకు భంగం కలిగే విధంగా పార్లమెంట్లో చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

# సెలవు దినాల్లో కూడా ఇంటి పన్ను వసూళ్లు వేస్తున్న గుడ్లవల్లేరు పంచాయతీ అధికారులు



గుడ్లవల్లేరు (కృష్ణా) :పలనాడు జ్యోతి: ప్రభుత్వ ఆదేశాల మేరకు నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లో భాగంగా సెలవు దినాల్లో కూడా ఆదివారం, సోమవారం వారం మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లో ఇంటి పన్ను వసూలు నిర్వహించినట్లు కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 70 శాతం ఇంటి పన్ను వస్తుంది చేసినట్లు తెలిపారు. ఉగాది,రంజాన్ పండుగలు సెలవు దినాలు అయినప్పటికీ నూరు శాతం ఇంటి, షాపు ల పన్నులు వసూళ్లు చేయాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ పర్యటన వేళ - అనుమతులున్నా ముందస్తు అరెస్టులు



అనకాపల్లి.పలనాడు జ్యోతి: అచ్యుతాపురంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయడానికి సోమవారం సాయంత్రం మంత్రి లోకేష్ వస్తుండటంతో ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడింది. తమ ప్రభుత్వంలో గృహ నిర్బంధం, ముందస్తు అరెస్టులు ఉండవని అసెంబ్లీలో చెప్పిన కొద్ది రోజుల్లోనే హోం మంత్రి వంగలపూడి అనిత సొంత జిల్లా అనకాపల్లిలో అరెస్టులు జరుగుతున్నాయి. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణలో ఆస్తులు, జీవనోపాధి పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని మంత్రి లోకేష్ కు వినతిపత్రం ఇవ్వడానికి సిపిఎం నేతలు ముందుగానే పోలీసు అనుమతి తీసుకున్నారు. బాధితులకు టీడీఆర్ బాండ్లు బదులు నగదు కింద పరిహారం చెల్లించాలని పలుచోట్ల సోమవారం ఉదయం నిరసనలు చేపట్టారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేటలో మానవహారం చేసిన సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, కె.సోమునాయుడును పోలీసులు అరెస్టు చేశారు. వాహనంలో బలవంతంగా తీసుకెళ్లారు. పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకొనే క్రమంలో సిపిఎం అచ్యుతాపురం మండల కార్యదర్శి ఆర్.రాము కాలికి గాయాలయ్యాయి. ఇనుప కంచె కు తగిలి ఫాంట్ చిరిగిపోయింది. మోకాలి కింద బలంగా గీసుకుపోయింది. పాదంపై స్వల్ప గాయం కావడంతో రక్తం వచ్చింది. సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను అనకాపల్లి జిల్లా సిపిఎం కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఖండించారు. రోడ్డు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరడానికి వెళ్లబోయే నాయకుల పట్ల కఠినంగా వ్యవహరించడం తగదని అన్నారు. రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, నిర్బంధం, అణిచివేతలకు భయపడి వెనక్కు తగ్గేదిలేదన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



హాలహర్వి :పలనాడు జ్యోతి: మండలంలోని చింతకుంట గూళ్యం గ్రామంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. చింతకుంట లోని పెద్ద మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.

# సోదర భావంతో మెలుగుదాం : సబ్ కలెక్టర్




ఆదోని (కర్నూలు):పలనాడు జ్యోతి: కుల మతాలకతీతంగా సోదర భావంతో మెలిగి మతసామరస్యాన్ని కాపాడుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు ఆదివారం కార్యాలయంలో డివిజన్ ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సబ్ కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమఅధ్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని సబ్ కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లా స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని సబ్ కలెక్టర్ ఆకాంక్షించారు.

# మతసామరస్యం ప్రజా సంస్కృతి కాపాడుకుందాం ఉగాది రంజాన్ సందర్భంగా నూతన చలివేంద్రం






పలనాడు జ్యోతి - పొన్నూరు: మత సామరస్యం ప్రజా సంస్కృతి కాపాడుకుందాం ఉగాది రంజాన్ పురస్కరించుకొని కుల మత రాజకీయాలకు అతీతంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ నేతృత్వంలో ఎండల తీవ్రత దృశ్య పాదాచార్యులకు మరియు డ్రైవర్లకుదాహార్తి తీర్చేందుకు పొన్నూరు పట్టణ తెలగాపాలెం వంగవీటి మోహన రంగా బొమ్మ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది పొన్నూరు ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె ప్రసాద్ రావు శ్రీ కోదండ రామాలయం దేవస్థానం పాలకు మండలి సభ్యులు అల్లం సాంబయ్య చుండూరు హనుమయ్య వీరి చేతుల మీదగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ప్రసాదరావు మాట్లాడుతూ మనిషి ఉన్నతంగా జీవించడం గొప్ప కాదని పదిమందికి ఉపయోగపడేలా జీవించడం తోటి వారికి ఆపదలో సహాయం అందించడం గొప్పతనం అని సంస్థ సభ్యులను ఉమాశంకర్ ను కొనియాడారు అల్లం సాంబయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ తెలగ పాలెం సెంటర్ వద్ద చలివేంద్రం పెట్టడం ఎంతోమందికి ఉపయోగపడుతుందని కులం మతం ప్రాంతం లేకుండా ఎంతోమందికి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలిచిన బ్లడ్ వెల్ఫేర్ సంస్థఅని కొనియాడారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయకుమార్ గోపిశెట్టి సురేష్ చిల్లా అనిల్ నాయుడు తిరుమల శెట్టి మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని వెంటాడుతున్న నైపుణ్యాభివృద్ధి కొరత




యశోదా నగర్ (తిరుపతి) :పలనాడు జ్యోతి: భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి కొరత వెంటాడుతున్నదని అవసరాలను బట్టి కాక, ఆదాయాలను బట్టి విద్య అందించడం మారిన తర్వాత ఈ ధోరణి మరింత ప్రబలిందని వక్తలు అన్నారు. ఆదివారం నాటి ఉదయం తిరుపతి యశోదా నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 25 కంప్యూటర్లతో కూడిన అత్యాధునికమైన శిక్షణా కేంద్రాన్ని తిరుపతి జిల్లా ఐదవ అడిషనల్ కోర్టు జడ్జి జి. రామ గోపాల్ ప్రారంభించారు. కంప్యూటర్లను తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన అతిథులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణా కేంద్రం ప్రారంభం సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి జడ్జి జి. రామ్ గోపాల్, ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణలు ప్రసంగించారు. వారి ప్రసంగంలో దేశంలో ఒక ఇంజనీరు ఉంటే పదిమంది డిప్లమా హోల్డర్స్ ఉండాలని ఒక డిప్లమా హోల్డర్ కు పదిమంది ఐటిఐ నిపుణులు ఉండాలనేది విధానమని గుర్తు చేశారు. కానీ దేశం దీనికి పూర్తి వ్యతిరేక దిశలో నడుస్తున్నదని ఇంజనీర్లు కుప్పలు తెప్పలుగా మార్కెట్లోకి వస్తున్నారని వారి కింద పని చేయాల్సిన ఐటిఐ, డిప్లమా అర్హతతో ఉండాల్సిన నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత విపరీతంగా పెరిగిందని గుర్తు చేశారు. కంప్యూటర్ లేని జీవితం ఊహించలేనిమని, కృత్రిమ మేధా భవిష్యత్తును శాసించనున్నదని ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ గుర్తు చేశారు. తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం స్థానంలో విద్యా, వైద్య కేంద్రం గాను, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ గాను దినదినాభివృద్ధి చెందుతున్నదని ఆయన సోదాహరణంగా వివరించారు. దేశంలో తిరుపతి సాంకేతికత, పరిశోధన, విద్యా, వైద్య రంగాలకు కేంద్రంగా, ఉన్నత ప్రమాణాలు కలిగిన ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. ఇది వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి తోడ్పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ తరపున సర్టిఫికెట్లను ప్రధానం చేయడానికి కృషి చేయాలని, తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. జడ్జి రామ్ గోపాల్ ప్రసంగిస్తూ 75 ఏళ్ల రాజ్యాంగ అనుభవాలను క్రోడీకరించుకుంటే నేటికీ అనేకమంది సామాజిక న్యాయానికి నోచుకోవడం లేదని, సామాజిక దృక్పథం ఉన్నవారు పరిమితమవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో సమాజంలోని ఈతి బాధలను పట్టించుకునే వేమన విజ్ఞాన కేంద్రం లాంటి కేంద్రాల అవసరం ఎంతగానో ఉందని వివరించారు. వేమన విజ్ఞాన కేంద్రం నైపుణ్యాభివృద్ధిలో అత్యున్నత ప్రమాణాలను సాధిస్తుందన్న ఆకాంక్షను జడ్జి రాంగోపాల్ వ్యక్తపరిచారు. తాను జడ్జిగా ఉన్నప్పుడు ఏలూరు జైలును సందర్శిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తన దృష్టికి వచ్చాయని చిన్నచిన్న నేరాలు చేసి నేర ప్రవృత్తికి అలవాటు పడిన 200 మందిని తాను స్వయంగా పరిశీలించానని వీరిలో బీటెక్, పిజి, డిగ్రీ స్థాయికి మించి చదివిన వారే అత్యధికులని వివరించారు. చదివిన చదువులకు ఉపాధికి సంబంధం లేని పరిస్థితి ఏర్పడిన రీత్యా ఈ దురదృష్టకరమైన పరిణామం కొనసాగుతున్నదని గ్రామాల నుంచి వలసలు పెరిగాయని గుర్తు చేశారు. వేమన విజ్ఞాన కేంద్రంలోని కార్యకర్తలు అంకితభావంతో విజ్ఞాన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని, తమ వ్యక్తిగత అవసరాలను పక్కనపెట్టి సమాజ సంక్షేమం కోసం పనిచేస్తున్న వారి కృషిని ఆయన అభినందించారు. వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలోని కంప్యూటర్ ల్యాబ్ లో అన్ని రకాల కోర్సులను నామమాత్రపు ఖర్చుతో విద్యార్థులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రొఫెషనల్స్ కు, ఇంటి వద్దన ఉండే మహిళలకు నేర్పించడం ముదావహమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి టెంకాయల దామోదరం అధ్యక్షత వహించగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ మాజీ కార్యదర్శి జి. వెంకటనారాయణ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ టి. విక్రమ్ రెడ్డి, సీనియర్ న్యాయవాది మట్టా పురుషోత్తం రెడ్డి, ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ శ్రీకాళహస్తి జనరల్ మేనేజర్ దొరై రాజ్, ఉప విద్యాశాఖాధికారి బాలాజీ, ఎంబీ విజ్ఞాన కేంద్రం విజయవాడ బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, పిచ్చాటూరు ఎంఈఓ హేమమాలిని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున, ముఖేష్, ముని లక్ష్మి, తహిరున్నిసా, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప, రఫీ, గురునాథం తదితరులు నిర్వహించారు..

# అసలైన సాంప్రదాయ ఉగాది పచ్చడి




పుత్తూరు :పలనాడు జ్యోతి: పుత్తూరు పట్టణంలో వాకర్స్ అసోసియేషన్ వారు ఆదివారం ఉగాది సందర్భంగా అసలైన సాంప్రదాయ దుస్తులను ధరించి కొత్త ఏడాదికి ఆహ్వానించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేఎల్ మూర్తి, వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వాకర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రావిళ్ళ మాధవ నాయుడు ఆధ్వర్యంలో ఉగాది పచ్చళ్ళు మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ రాజు సహకారంతో (ఉగాది) విశ్వా వసు నామ సంవత్సర శుభాకాంక్షలతో వినూత్నంగా అంబేద్కర్ సర్కిల్ నందు నేటి తరానికి రాబోయే తరానికి ఉగాది అసలైన సాంప్రదాయం గురించి తెలియజేస్తూ రోడ్లో పాదచారులకు, ప్రజలకు షడ్రుచుల ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముని కృష్ణయ్య, గోపికృష్ణ గుణశేఖర్ రెడ్డి, రఫీ అహ్మద్, కేకేసి కాలేజ్ కుప్పయ్య శెట్టి, వైస్ చైర్మన్ కే నరసింహారావు, వాకర్స్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# డ్రీమ్స్ లో అలరించిన ఉగాది వేడుకలు..



రాజమహేంద్రవరం :పలనాడు జ్యోతి: డ్రీమ్స్ స్కూల్లో నిర్వహించిన ఉగాది వేడుకలు అలరించాయి. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిర్వహించిన ఉగాది వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి.. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. తెలుగు సంస్కృతి సాంప్రదాయలు ఉట్టిబడే విధంగా సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు సందడి చేశారు. సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు, అష్టావధాన, పంచాంగ శ్రావణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినిలు స్వయంగా ఉగాది పచ్చడిని తయారు చేశారు. అనంతరం విద్యార్థులు ఉగాది పచ్చడి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అంగర రమేష్, ప్రిన్సిపాల్స్ వి సంధ్యా కుమారి,జి విమలా రోజి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిపాలనాధికారిగా తులసి కృష్ణ



పలనాడు జ్యోతి మార్చి 31:ముమ్మిడివరం మండలం మండల పరిషత్ పరిపాలనాధికారి (ఏవో) హెచ్ తులసీ కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు పరిపాలనాధికారి నాగ శ్రీనివాస్ కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయం నందు పరిపాలన అధికారి గా బదిలీ అయ్యారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పండగ



తెనాలి( పలనాడు జ్యోతి) మార్చి 31, కొల్లిపర మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు, ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షలు తర్వాత ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ సం దేశం ఇచ్చారు. సర్వ మానవాళిని ఎళ్లవేళలా సుఖ సంతోషాలతో కాపాడాలని అల్లాహ్ న్ను వేడుకున్నారు. కొల్లిపర మండలంలోని మసీదులను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

# వ్యవసాయ సహకార సంఘం అక్రమాలపై విచారణ.




పలనాడు జ్యోతి 31: అల్లవరం మండలం దేవగుప్తం సొసైటీ లో అక్రమాలు జరిగాయని అమలాపురం శాసనసభ్యులు నిర్వహించిన ప్రజాధర్బరులో దేవగుప్తం సంఘ సభ్యులు పలువురు పిర్యాదు చేసారు. సంఘములో రైతులు రుణాలు తీసుకొని వడ్డీతో సహా చెల్లెస్తున్నారు అయితే వివిధ వ్యాపారాల పేర్లతో వచ్చిన ఆదయాన్ని కమిషన్ల కోసం పెట్టుబడి పెట్టి నిధులు దూర్వినియోగం చేసారు. ప్రజాధర్బార్లో రైతులు పిర్యాదు పై అమలాపురం శాసనసభ్యులు ఆదేశాలతో సహకార అధికారులు దేవగుప్తం సోసైటీ పై విచారణకు ఆదేశాలు జారీ చేసారు

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఉన్నత స్థాయి న్యాయవిచారణ చేయాలి.. క్రైస్తవ సంఘాలు




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట: పెనుమంట్ర: మార్చి 31:హైదరాబాద్ తిరుమలగిరి సమీపంలోని ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన క్రీస్తు సందేశకుడు, వ్యాఖ్యాత ప్రగడాల ప్రవీణ్‌కుమార్ (45) మృతదేహాన్ని 25వ తేదీ మంగళవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు పక్కన స్థానికులు గుర్తించారు. ఆరోజు నుండి రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ మృతి చెందలేదని, అనుమానాలు ఉన్నాయని ఇది హత్యేనని పాస్టర్లు, క్రైస్తవ నాయకులు,అభిమానులు,దళిత,ప్రజా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు.సోమవారం సాయంత్రం 4 గంటలకు మార్టేరు జంక్షన్ (నర్సాపురం - నిడదవోలు హైవే)లో ఆచంట నియోజకవర్గ స్థాయిలో యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై రోజుకు ఒక రకంగా మీడియాలో వస్తున్న కథనాలకు నిరసన తెలియజేస్తూ, పాస్టర్ ప్రవీణ్ మరణంపై ఉన్నత స్థాయి న్యాయవిచారణ కోరుతూ, క్రైస్తవులపై, చర్చిలపై దాడులను నివారించి దోషులకు కఠిన శిక్షలు వేయాలని ప్రజా,దళిత సంఘాల సహకారంతో పెద్ద ఎత్తున మహిళలు, యవనస్తులు, క్రైస్తవ అభిమానులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో పాస్టర్స్ పాలపర్తి రాజకుమార్, పలివెల ప్రేమ్ కుమార్, గెడ్డం శామ్యూల్ జాన్సన్, కొడమంచిలి డేవిడ్, తిమోతి రాజు,బిషప్ బెనర్జీ,బొడ్డు దేవిద్రాజు,గుత్తుల సాల్మన్ దొర, మోజెస్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నన్నేటి పుష్పరాజ్, దళిత నాయకులు ఉన్నమట్ల మునిబాబు, యాదాల రవిచంద్ర, కమ్యూనిస్టు నాయకులు కేతా గోపాలం,శర్మ, సుబ్బరాజు, ఎస్సీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చవ్వాకుల భరత్,టిడిపి నాయకులు వెలగల మల్లి, వైఎస్ఆర్సిపి నాయకులు, విప్పర్తి ప్రభాకర్, పోతుమూడి రామచంద్ర తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మాట్లాడగా, వేలాదిగా పాస్టర్లు, విశ్వాసులు, యవ్వనస్తులు, క్రైస్తవ అభిమానులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు పాల్గొని మద్దతు ప్రకటించారు.

# వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలి




నెల్లూరు:పలనాడు జ్యోతి: అనంతసాగరం మండల కేంద్రములో రంజాన్ పండుగ ఈద్ నమాజ్ చదువుకొన్న తర్వాత ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఈద్ గా నుండి బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ భూములను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అప్పగించడానికి వక్ఫ్ చట్టం అడ్డంగా ఉన్నది కావున ఉన్న చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారు. దేశంలో రైల్వే తర్వాత అధిక ఆస్తులు ఉన్నది కేవలం వక్ఫ్ బోర్డుకు ఉన్నదని అన్నారు. మసీదులకు, మద్రసలకు, ఈద్ గా లకు, దర్గాలకు ఆస్తులు, భూములను అనేక మంది వక్ఫ్(దానం)ఇచ్చారని వాటిని లాగుకొనే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేస్తుందని అన్నారు. ఈ దేశం లౌకికదేశం కావున అన్ని మతాలు సామరస్యంతో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. మైనారిటీల మీద జరిగే దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్వర్ బాషా, ఆవాజ్ కమిటీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇష్తియాఖ్ అహ్మద్, మండల కార్యదర్శి సలీం మరియు ముస్లిం మైనారిటీ నాయకులు ఖాసిం బాషా, గఫ్ఫార్ సర్దార్, ఖాజామొహిద్దీన్, రబ్బానీ, రసూల్, రహంతుల్లా,ముస్లిం మత పెద్దలు, అనంతసాగరం లోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పల్నాడును అన్ని విధాలా ఆదుకోవాలి



పల్నాడు జిల్లా : అన్ని విధాల వెనుకబడిన పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆయన విలేకర్లఓ మాట్లాడారు. ఏప్రిల్ చివరి వరకు సాగునీరిచ్చి పైర్లను కాపాడాలని, పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరారు. మిర్చికి రూ.25 వేలు, కందులు, మినుములు, ఇతర అపరాలకు మద్దతు ధర ప్రకటించి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా కొనాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ విధి విధానాలు రూపొందించలేదన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించకుండానే బనకచర్లతో పాటు 100 గ్రామాలకు తాగునీరు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే వరికపూడిసెలను నిర్మిస్తామంటున్నారని, కేంద్ర అటవీ శాఖకు అనుమతులకు చెల్లించాల్సిన రూ.14 కోట్లను చెల్లించి, ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యా పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో ప్రభుత్వ రంగంలో యూనివర్సిటీ, నియోజకవర్గానికి ఒక డిగ్రీ కాలేజీ, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. స్కీం వర్కర్లపై పెరిగిన రాజకీయ వేధింపులను అరికట్టాలని, నకరికల్లు మండలంలో ఆత్మహత్య చేసుకున్న అంగన్వాడీ ఫాతిమా బేగం కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ఏ సేవలు చేస్తున్నారని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని, మూడేళ్లుగా సాగునీరు సక్రమంగా ఇవ్వకపోవడంతో వరిసాగు చేపట్టని రైతులు ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసిన నేపథ్యంలో ఖరీఫ్ రబీలో వరి సాగు చేశారని తెలిపారు. వ్యవసాయ రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు ఎ.ప్రసాదరావు పాల్గొన్నారు.

# కఠినంగా మోటారు వాహన చట్టం అమలు



పల్నాడు :పలనాడు జ్యోతి: మోటారు వాహన చట్ట నిబంధనలను కఠినంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాలు వాటిల్లకుండా, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రవాణా శాఖ అధికారులకు 13వ అదనపు జిల్లా కోర్టు న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ సూచించారు. మోటారు వాహన చట్టంలో వచ్చిన నూతన నిబంధనలపై హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, పోలీసులకు, రవాణా శాఖ అధికారులకు శనివారం అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, గూడ్స్ వాహనాలలో ప్రయాణించే వారిపై, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపే వారిపై, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించే వారిపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. చట్టంలో రూపొందించిన నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయనే విషయం ప్రజలు గమనించాలన్నారు.

# ముస్లిం సోదరుల సమక్షంలో రంజాన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆదిమూలపు సురేష్.





సింగరాయకొండ. (పలనాడు జ్యోతి) మార్చి 31. ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం నాడు ముస్లిం సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిఎసి సభ్యులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముస్లిం పెద్దల సమక్షంలో రంజాన్ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు తెలిపారు ఆయన పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఈ సందర్భంగా మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం యావత్తు ప్రజానీకానికి ప్రత్యేకంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అన్నారు అలాగే ముస్లిం యువకులు మత పెద్దలు సమక్షంలో డాక్టర్ ఆదిమూలపు సురేష్ కి అందరి సమక్షంలో విందు ఏర్పాటు చేసి నారు అందరితో కలిసి మెలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా హాజరైనారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఏది ఏమైనప్పటికీ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఈరోజు ముస్లింలు ఎంతో ఘనంగా రంజాన్ కార్యక్రమం విజయవంతం చేయడం పట్ల ముస్లిం యావత్ సమాజానికి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ముస్లిం పెద్దలు యువకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మార్క్సిస్టుల 'మహా' పండుగ..!




నెల్లూరు :పలనాడు జ్యోతి: కమ్యూనిస్టుల ప్రజా పోరాటాల కేంద్రం నెల్లూరు నగరం సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు సంసిద్ధమైంది. నేటి నుంచి మూడు రోజులు ఘనంగా నిర్వహించనున్నారు.. మాగంట లేవుట్‌లోని సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్)లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం బేబి ప్రారంభించనున్నారు. నెల్లూరు నగరం అరుణోరణమైంది. ప్రతి నోటా సిపిఎం మహాసభల ఊసులే. రాష్ట్ర నలమూలల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు నగరం చేరుకున్నారు. ప్రతినిధులు, ముఖ్య అతిధులు నగరానికి చేరుకుంటున్నారు. రాష్ట్రంలోని ఐదు ఉద్యమ కేంద్రాల నుంచి ప్రారంభమైన జాతాలు శుక్రవారం రాత్రి నగరానికి చేరుకున్నాయి. ప్రతినిధుల సభా ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చుదిద్దుకుంది. నగరంలోని సిపిఎం ప్రచారం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది.. దక్షిణ భాతర కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ రథసారథి, పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 27వ రాష్ట్ర మహాసభలకు నెల్లూరు నగరం సర్వాంగ సుందరంగా తయారైంది. నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా మహాసభల సందడి కనిపిస్తోంది. "ఇంటికో మనిషి ఊరుకో బండి..నెల్లూరు తరలిరండి" అనే నినాదంతో ప్రదర్శన, బహిరంగ సభల విజయవంతానికి సిద్ధమయ్యారు. మూడు రోజులు ప్రతినిధుల సభ నిర్వహించే మాగుంట లేవుట్‌లోని అనిల్‌గార్డెన్ వద్ద ఏర్పాట్లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పి. మధు. వెంటేశ్వర్లు పరిశీలించారు. ప్రతినిధులకు . భోజనం, వసతి, రవాణా, వైద్యం అన్ని విషయాలను దగ్గరుండి చూస్తున్నారు. ప్రతినిధుల సభ వేదికను ప్రత్యేకంగా తయారు చేశారు. భారీ ఎల్ఇడి స్క్రీన్లు ఆకర్షణగా ఉంది. పుచ్చపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య నిలువెత్తు ప్లెక్సీలతోపాటు, సీతారాం ఏచూరి చిత్రం స్క్రీన్‌పై ఉండేలా చేశారు. మరోవైపు విఎంఎస్ నంబూద్రిపాద్, బుద్ధదేవ్ బట్టాచార్య, పోటోలు పెట్టారు. ప్రతినిదుల సభ వద్ద కేరళ తరహా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వాగత ద్వారాలు అటు , ఇటు జాతీయ, రాష్ట్ర నాయకులు చిత్ర పటాలు ఉంచారు. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు నగరానికి చేరుకున్నారు. నగరంలోని వారికి 12 చోట్ల వసతి ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్‌లో వలంటీర్లను ఏర్పాటు చేసి స్వాగతించనున్నారు. మహాసభల్లో ప్రతినిధులకు సేవలందించడానికి సుమారు రెండు వందల మంది వలంటీర్లను సిద్ధం చేశారు. రాష్ట్రంలోని ఐదు కేంద్రాల నుంచి ప్రారంభమైన జాతాలు శుక్రవారం రాత్రి అనిల్‌గార్డెన్ వద్దకు చేరుకున్నాయి. ఆహ్వాన సంఘం స్వాగతం పలికింది. ముఖ్య అతిధులు, కేంద్ర నాయకులు, ప్రతినిధులకు చక్కటి ఆతిథ్యం ఇచ్చేలా ఇప్పటికే నగరంలోని ప్రధాన హోటళ్లు, అపార్ట్‌మెంట్లు, మీటింగ్ హాల్ సిద్ధం చేశారు. నగరం అరుణశోభితం..!నెల్లూరు నగరం అరుణశోభితమైంది అటు నుంచి ఇటు ఇటు నుంచి అటు ఎటూ చూసినా ఎర్రకాంతులు చిమ్ముతున్నాయి.. 47 సంవత్సరాల తరువాత నెల్లూరు నగరంలో జరుగుతోన్న సభలు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అహోరాత్రులు కష్టపడ్డారు. . నగరంలో ప్రధాన కేంద్రాలు, కూడళ్లు సిపిఎం ప్లెక్సీ, తోరణాలు, హోర్డింగ్‌లతో దర్శనమిస్తున్నాయి. నెల్లూరు రైల్వే స్టేషన్, బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్, బోసుబొమ్మ, సుందరయ్య బొమ్మ, అంబేద్కర్ బొమ్మ, మద్రాసు బస్టాండ్, ఆర్‌టిసి, మాగుంట విగ్రహం, వేదాయపాళెం. అన్నమయ్య సర్కిల్, బెజవాడ గోపాల్‌రెడ్డి, వెంటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డికాలనీ, పడుగుపాడు కేంద్రాలతోపాటు నగరంలోని ప్రదాన కూడళ్లు ఎరుపెక్కాయి.. స్థానిక హరనాథ్‌పురం సెంటర్‌లో సిపిఎం నాయకులు, కాయం శ్రీనివాసులు నేతృత్వంలో ఏర్పాటు చేసిన స్వాగత ఏర్పాట్లు కూడలిలో అరుణకాంతులు చిందుతున్నాయి. జిల్లా వ్యాపితంగా కావలి, ఆత్మకూరు, ఉదయగిరి,కందుకూరు, బుచ్చిరెడ్డిపాళెం,తోపాటు అన్ని కేంద్రాల్లో మహాసభల హడావుడి నెలకొంది. బాలాజీ నగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయం విద్యుత్ దీపాలతో వెలిగిపోతోంది. ఈ ప్రాంతంలో గోడరాతలు ప్రత్యేకం ఆకర్షణగా నిలిచాయి.కార్మికులు, కర్షకులు, తమ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మహాసభల తోరణాలు, జెండాలతో నింపుతున్నారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డులోని చేపల మార్కెట్ కార్మికులు తమ ప్రాంతానికి పార్టీ పతాకాలతో నింపారు. స్థానిక హరనాద్‌పురం సెంటర్‌లో ఏర్పాటు చేసిన తోరణాలు నగరవాసులను అబ్బురపరుస్తున్నాయి. ప్రత్యేక క్రేన్లు ఏర్పాటు చేసి ఎర్రతోరణాలతో గొడుగులా తయారుచేశారు. శుక్రవారం రాత్రికి నగరం మంతా ప్రచారం పూర్తి చేసుకుంది. ఎర్రతోరణాలు, బ్యానర్లు, ప్లెక్సీలు, ఆర్చీలతో నిండిపోయింది. మహిళలు, యువత, పిల్లలు, అందరూ మహసభల ఏర్పాట్లులో నిమగమయ్యారు. ప్రతినిదుల సభా వేదికను అందంగా ముస్తాబు చేశారు. సిపిఎం రాష్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు దగ్గరుండి పరిశీలించారు. ప్రతినిధులకు మంచి అనుభూతిని పంచేలా ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేసింది. నేడు సభలు ప్రారంభం ! నెల్లూరు నగరంలో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను శనివారం ఉదయం 9 గంటలకు మాగుంట లేఅవుట్‌లోని అనిల్ గార్డెన్ (సీతారాం ఏచూరి) నగర్‌లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి ప్రారంభించనున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారులు 24 గంటలు కష్టపడి స్థూపం తయారుచేశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రారంభ సభకు నగరంలోని ప్రముఖులు, ఇతర రాజకీయపార్టీల నాయకులను ఆహ్వానించారు. కేరళ నుంచి వచ్చిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబికి చెన్నరు విమానాశ్రయంలో ఆహ్వాన సంఘం స్వాగతం పలికింది. అర్‌అండ్‌బి అతిథి గృహానికి చేరుకున్నారు.. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు నగరం చేరుకున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ నుంచి పరిశీలకులుగా అరుణ్‌కుమార్, డాక్టర్ హేమలత హాజరుకానున్నారు.

# ఆదరణ లేని కోర్సులకు మంగళం.. బడ్జెట్‌కు ఆమోదం..

ఎఎన్‌యు : పలనాడు జ్యోతి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్ల క్రితం ప్రారంభించిన సెల్ఫ్ సపోర్ట్ కోర్సులలో ఆదరణ లేని కొన్ని కోర్సులను మూసివేసేందుకు అకడమిక్ సెనేట్ నిర్ణయించింది. ఈ మేరకు శనివారం జరిగిన 89వ అకడమిక్ సెనేట్ సమావేశంలో సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముందుగా వర్సిటీ 2025-26 వార్షిక బడ్జెట్‌తో పాటు కొన్ని నూతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను తొలుత రూ.69 కోట్ల 52 లక్షల బ్లాక్ గ్రాంట్‌గా ఆ తరువాత అదనపు గ్రాంట్ కింద రూ.14 కోట్ల 50 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. విదేశీ విద్యార్థులను ఆకర్షించేందుకు 2024-25 విద్య సంవత్సరానికి రూ.కోటి 75 లక్షల కేటాయించినట్లు తెలిపారు. అవార్డులు అందించేందుకు రూ.63.50 లక్షలు, అకడమిక్ ఎగ్జిబిషన్ నిర్వహణకు రూ.40 లక్షలు, సదస్సులు, వర్క్ షాపులు సింపోజియాల నిర్వహణకు రూ.కోటి, లైబ్రరీలో పుస్తకాలు, జర్నల్స్ పీరియాడికల్స్, ఎలక్ట్రానిక్ బుక్స్, లైబ్రరీలో సౌకర్యాల నిమిత్తం రూ.95 లక్షలు కేటాయించారు. విభిన్న ప్రతిభావంతులకు, మహిళ విద్యార్థినులకు నగదు అవార్డు




ఇచ్చేందుకు రూ.3 లక్షలు, రీసెర్చ్ సెంటర్ల నిర్వహణకు 96 లక్షలను కేటాయించినట్లు తెలిపారు. రీసెర్చ్ పబ్లికేషన్, పేటెంట్ హక్కులకు రూ.30 లక్షలు, రీసెర్చ్ సెంటర్ల నిర్వహణకు రూ.96 లక్షలను కేటాయించినట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న బాలుర, బాలికల వసతి గృహాల కొనసాగింపునకు రూ.12 కోట్లు కేటాయించగా కంప్యూటర్ సైన్స్ కోర్సులకు నూతన భవన నిర్మాణానికి రూ.28 కోట్ల 75 లక్షలకు బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టారు. ఐసిటి సర్వీసెస్ సేవల నిమిత్తం న్యూఢిల్లీ డెబ్ ఆదేశాల మేరకు రెండు కోట్లు ఖర్చు చేయనున్నారు. రూసా కింద 51 ప్రాజెక్టులు శాంక్షన్ అయ్యాయి. ప్రభుత్వం అందించే బ్లాక్ గ్రాంట్‌ను రూ.84 కోట్ల నుంచి రూ.170 కోట్లకు పెంచాలని కోరారు.

పలనాడు జ్యోతి

మంగళవారం.01.04.2025

# ముస్లిం సోదర సోదరీమణులకు అస్సలాము అలైకుమ్ రంజాన్ శుభాకాంక్షలు.

## ఈద్ ముబారక్ గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ..







పిడుగురాళ్ల పలనాడు జ్యోతి: మార్చి 31పిడుగురాళ్ల పట్టణం లోని యరపతినేని నగర్ లోని ఈద్ గా లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముస్లిం సోదరులతో కలిసి ఆనందోత్సవాలతో ఈదుల్ ఫితర్ నమాజ్ చదివి రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ నమాజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ "పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నియమనిష్టలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు తీసుకుని ఉపవాసాలు ఉండి ఉపవాస దీక్షలు ముగించి, ఈదుల్ ఫితర్ నమాజు చదువుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు,గత రంజాన్ పండుగకు నమాజ్ కు వచ్చినప్పుడు నేను మాజీ శాసనసభ్యుణ్ణి ఇప్పుడు మీ అందరి ఆశీస్సులతో అల్లా దయతో ఈ రంజాన్ పండుగ కు శాసనసభ్యునిగా మీ ముందున్నాను. ముస్లిం సోదరులందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని, అన్ని వృత్తులకు సంబంధించిన వారు చేతినిండా పని ఉండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ "అల్లాహ్" ని వేడుకుంటూ, నేను ముస్లిం కుటుంబంలో పుట్టకపోయినా ముస్లిం సోదర సోదరీమణులకు సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు ఆనందపడుతున్నాను. రాజకీయ జీవితంలో ఉన్నన్నాళ్లు, తర్వాత కూడా ముస్లిం సోదరులకు అండగా ఉంటానని ఇప్పుడు మనమందరం నమాజ్ చదువుకుంటున్న ఈద్గా ను రెండు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా మూడు ఎకరాల స్థలం శాంక్షన్ చేపించి ముస్లిం సోదరులకు నా వంతు సాయంగా నా సొంత డబ్బులతో ఈద్గా ఏర్పాటు చేయడం జరిగింది. గత పాలకులు ఈద్గాలో ముస్లిం సోదరులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి పార్టీల వంకతో ఇక్కడ ఎటువంటి ఏర్పాటు చేయకపోయినా మనమే చేశాం. మీ అందరి ఆశీస్సులతో ముస్లింల చిరకాల కోరిక అయినటువంటి హజ్ యాత్రకు నేను కూడా పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో భారతదేశంలోని ఏ ఎమ్మెల్యే చేయనంతగా హజ్ కు వెళ్లే సోదర సోదరీమణులకు తలా రూ.లక్ష రూపాయలు ఇచ్చి సుమారు 50 మందిని మక్కా యాత్రకు పంపించి ఆ పుణ్యంలో పాలుపంచుకున్నాను. మా గురజాల నియోజకవర్గంలో మనం పెట్టిన తర్వాతే మొన్న 2024 ఎన్నికల్లో కూటమి ఎజెండాలో కూడా హజ్ యాత్రకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగింది. ఇకనుండి హజ్ కు వెళ్లే ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు ఇచ్చి గురజాల నియోజకవర్గ ముస్లిం సోదరులకు నా తరఫున లక్ష రూపాయలు ఇచ్చి పంపించడం జరుగుతుందని అన్నారు. పార్టీలకతీతంగా ముస్లిం సోదరుల్లో ఒకడిగా ఉంటూ మీకు సేవ చేసుకుంటానని, మీరు కూడా మీలో ఒకడిగా నన్ను ఆదరించాలని" ఈ సందర్భంగా కోరారు.పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం యరపతినేని నగర్ లోని ఈద్గా మరియు జానపాడు రోడ్డు లోని ఈద్గా నందు నమాజ్ చదివే ముస్లిం సోదర సోదరీమణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో కూలర్ లు, టెంట్ లు షామియానాలు, త్రాగునీరు సదుపాయాలు కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాజీ మౌలానా అబ్దుల్ కరీం నమాజ్ చదివించారు. పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ శాసనసభ్యులు శ్రీనివాసరావు ని ముస్లిం సాంప్రదాయ దుస్తుల్లో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు షేక్ బాబావలి, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ టిడిపి మస్తాన్ వలి, పట్టణ ఉపాధ్యక్షులు కార్ సైదా, షేక్ టిడిపి బాషా, ఫరీద్ మేస్త్రి, పెద్ద బుడే, షేక్ ఖాదర్ వలి, షేక్ ముజీబ్, సయ్యద్ ఇర్షాద్, డాక్టర్ వలి, డాక్టర్ సర్దార్, వాచర్ బుడే, అబ్దుల్ గనీ, షేక్ రజాక్ సోఫీ, మోమిన్ గని, ఇమ్రాన్, పఠాన్ ఖాసిం, కొట్టు భాష, ముస్తఫా, నాగూరు, షేక్ జిలాని, షేక్ జమాల్, షేక్ ఇంతియాజ్, షఫీ లతో పాటు పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మరియు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూడా పాల్గొని ముస్లిం సోదరులతో పాటు ఈద్ నమాజ్ ఆచరించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ముస్లిం సోదరులు అందరూ ఆనందోత్సాహాలతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ యరపతినేని శ్రీనివాసరావు ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మాచర్ల అభివృద్ధికి 100 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం



మాచర్ల :పలనాడు జ్యోతి: మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజా అవసరాల నిమిత్తం 100 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంట భూములను అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఆక్రమణలకు గురైన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ, చెరువు, కుంట పోరంబోకు భూములను ఆక్రమించుకుని విలాసవంతమైన భవనాలను హైడ్రా కూల్చివేసినట్లుగా మాచర్లలో కూడ కూల్చివేతలు ఉ ంటాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో 3, 6 సెంట్ల పిడబ్ల్యూడి భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. మాచర్ల మున్సిపాలిటి పరిధిలో భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ ఉంటుందన్నారు. డ్రోన్ ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ భూములకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జల్‌జీవన్ మిషన్ కింద మాచర్లకు రూ.1100 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించే పనులకు మే నెలలో సిఎం చంద్రబాబు ద్వారా శంకుస్థాపన చేయిస్తామని అన్నారు. బుగ్గవాగు రిజర్వాయర్ నుండి మాచర్ల టౌన్‌కు మంచినీరు తరలించేందుకు కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా రూ.100 కోట్లతో స్కీమ్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మాచర్ల మున్సిపల్ క్వారీలో అవసరమైన తాగునీరు అందుబాటులో ఉందన్నారు. ఎంఎల్ఏ వెంట మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కమిషనర్ డి.వేణుబాబు, తహశీల్దార్ కిరణ్‌కుమార్ ఉన్నారు.

పిన్నెల్లి ఇంట్లో పనికి మున్సిపాల్టీ జీతం ఎందుకివ్వాలి

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లో పని చేసి మున్సిపాలిటి వారిని జీతాలు ఇవ్వమని ఎలా అడుగుతారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలోని తాగునీరు సరఫరా చేసే పంప్‌హౌస్‌ను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. అక్కడ ఆయన్ను యూనియన్ నాయకులు కలిసి అవుట్ సోర్సింగ్ కార్మికులను పనుల్లోకి తీసుకోవటం లేదని వివరించారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ పైవిధంగా వ్యాఖ్యానించారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి



ప్రకాశం:పలనాడు జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింలకు అండగా ఉంటానని చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రంజాన్ ఈద్ నమాజ్ అనంతరం ముస్లింలు చేతులకు నల్ల రిబ్బన్ కట్టుకుని స్థానిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వక్ఫ్ గత పార్లమెంటులో వక్ఫ్ చట్ట సవరణ జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమిస్తూ సవరణలపై అభ్యంతరాలు అభిప్రాయాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా పార్లమెంటుకు ప్రజల, ప్రజా సంఘాల అభిప్రాయాలను సమర్పించవలసిన జెపిసి ఏకపక్ష ధోరణితో ప్రజల అభిప్రాయాలను, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను, అభిప్రాయాలను పక్కనపెట్టి తమ ఏకపక్ష విధానాలతో వక్ఫ్ చట్ట సవరణ ప్రతిపాదనలు పంపారు. కేంద్ర ప్రభుత్వం అనుకున్నదే అమలు జరుపుకునేలా చేసుకున్నది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని గతంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లిం సమాజానికి తానెప్పుడూ అండగా ఉంటానని వాగ్దానం చేసి ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల పక్షాన ఆలోచించి వఖ్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలి. పార్లమెంట్ రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం బిల్లును వ్యతిరేకిస్తే మీరు దేశంలో ఉన్న ముస్లింలందరికీ గొప్ప మేలు చేసిన వారవుతారని కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి మొత్తం ముస్లిం సమాజం తరపున అభ్యర్థిస్తున్నామని ముస్లిం ప్రజాసంఘాల నాయకులు చెప్పారు. వక్ఫ్ కౌన్సిల్ బోర్డులో ముస్లింయేతరులను సభ్యులుగా చేర్చడం ,వక్ఫ్ ఆస్తుల ను సర్వే కమిషన్ కు బదులుగా, కలెక్టర్ సర్వే చేసేందుకు వీలు కల్పించడం. వక్ఫ్ ట్రిబునల్ నిర్ణయాలను హైకోర్టులో సవాలు చేసేందుకు అనుమతించడం వంటి కీలక మార్పులను బిల్లులో ప్రవేశపెట్టారు. వక్ఫ్ ఆస్తులను ఉపయోగిస్తున్న వారి విషయంలో జోక్యం చేసుకోకూడదు అని అనడం అంటే ఆక్రమణదారులను రక్షణ కల్పించడమే తప్ప మరొకటి కాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. వక్ఫ్ భూములు, ఆస్తులు ఏ సామాజిక వర్గం కోసమైతే ఇవ్వబడ్డాయో, ఆ సామాజిక వర్గానికి తీరని నష్టం చేయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు, జెయింట్ పార్లమెంటరీ కమిటీలో గల సభ్యుల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా ఎన్ డి ఏ కూటమి సభ్యుల ప్రతిపాదనలు ఆమోదించడం, ద్వారా రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను ఉద్దేశపూర్వకంగానే, ఉల్లంఘించారని సీనియర్ ముస్లీమ్ నాయకులు సయ్యద్ సర్దార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టసవరణ కావడం ద్వారా ముస్లిం మైనార్టీల, ఆ సామాజిక తరగతుల విద్య, ఉపాధి, ఉద్యోగ, ధార్మిక కార్యక్రమాలను, వారి అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వారా, నియంతృత్వ పాలన శాశ్వతపరచుకోవాలని తపన తప్ప దేశ ప్రజలకు శ్రేయస్కరమైన పాలన అందించాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని వారన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను స్వేచ్ఛను హాని కలిగించే చట్టాల వల్ల రాజ్యాంగ మూల స్వభావమే మార్పుకు గురవుతుందని, రాజ్యాంగాన్ని దేశ ప్రజల హక్కులను ప్రజలే ఐక్యంగా ఉద్యమించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ముస్లిం హక్కులను కాపాడుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు ,ధార్మిక నాయకులు నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, అడ్వకేట్ షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, జిలాని, షేక్ గౌస్ బాషా, పఠాన్ హసన్ ఖాన్, షేక్ అబుల్ రవూఫ్. షేక్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిదానంపాటి అమ్మవారిని దర్శించుకున్న జంగా కృష్ణమూర్తి



మాచర్ల పలనాడు జ్యోతి: మార్చి 31 పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం అడిగొప్పల గ్రామంలో వెలసిన శ్రీ నిదానంపాటి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం వేద పండితులచే వేదాఆశీర్వచనం మరియి అమ్మవారి తీర్థప్రసాదాలు అందుకున్న లిటి. టి. డి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మరియు పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాగంటి వెంకటేశ్వర్లు , ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రమును ప్రారంభించిన డాక్టర్ గజ్జల...



రాజుపాలెం పలనాడు జ్యోతి: మార్చి 31 మండలం రెడ్డిగూడెం గ్రామంలో షేక్ అక్బర్ ఉచిత మంచినీటి చలివేంద్రం ను ప్రారంభించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ చలివేంద్రం గుంటూరు హైదరాబాద్ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసినందున ఈ దారిలో వెళ్లే ఎంతోమందికి దాహాన్ని తీరుస్తుందని తెలియజేశారు. షేక్ అక్బర్ జ్ఞాపకార్థం వేసవికాలంలో చలివేంద్రంను ఏర్పాటు చేసినందుకు వారి కుమారులను అభినందించిన సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేపూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నృత్య శిక్షకురాలు శివకుమారికి ఉగాది పురస్కారం



ప్రకాశం:పలనాడు జ్యోతి: ప్రముఖ నృత్య శిక్షకురాలు శివకుమారికి అరుదైన ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం నాడు స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆమెను ఘనంగా సత్కరించారు. ఒంగోలుకు చెందిన శివకుమారి శ్రీ నళిని ప్రియ కూచిపూడి నృత్య నికేతన్ శిక్షకురాలుగా ప్రసిద్ధి చెందారు.ఒంగోలు తో పాటు పలు ప్రాంతాలకు చెందిన పాఠశాలలు, కళాశాలల, వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అనుభవం ఉంది. ఆమె శిష్య బృందం పలు ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు పొందారు. ఆమె ప్రతిభను గుర్తించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలోఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్,ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన తంగుటూరి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్......




పిడుగురాళ్ళ పలనాడు జ్యోతి:మార్చి 31పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ఆర్టీసీ బస్టాండ్(డిపో) వద్ద ప్రయాణికులు వేసవి దాహార్తికి ఇబ్బంది పడుతున్నారని ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయాలని డిపో మేనేజరు తంగుటూరి వెంకటసుబ్బారావు (పెద్ద సుబ్బారావు) చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీనివాసరావు, సతీష్ లను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లిపాండురంగ శ్రీనివాసరావు లి విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించినారు. ఆయన మాట్లాడుతూ పెద్ద సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్, అసిస్టెంట్ మేనేజరు ఆర్టీసీ సిబ్బంది మరియు లెక్కల వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరుపుల తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం



నరసాపురం(పశ్చిమ గోదావరి జిల్లా):పలనాడు జ్యోతి: నరసాపురం పట్టణంలోని మోకావారిపాలెం వద్దనున్న కుషన్ పరుపుల తయారీ కేంద్రంలో సోమవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో పరిసర ప్రాంత ప్రజలు భయంతో పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సకాలంలో మంటల్ని అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రాథమిక అంచనా ప్రకారం ప్రాథమిక సమాచారం ప్రకారం ఆస్తి నష్టం రూ 20 లక్షల ఉంటుందని ఫైర్ సిబ్బంది అంచనా వేశారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సంఘటన ప్రదేశాన్ని సందర్శించి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# బీద విద్యార్థి చికిత్స కొరకు ఆర్థిక సహాయం



ప్రకాశం: పలనాడు జ్యోతి: మండలంలోని కట్టావారిపాలెం గ్రామ బి.సి కాలనీకి చెందిన బీద విద్యార్థి తన్నీరు అత్యుత్ కుమార్ అనారోగ్యంతో మంచంలో ఉన్నందున మెరుగైన చికిత్స కొరకు గ్రామ వాసి మామిళ్ళపల్లి నరసింగరావు కుటుంబ సభ్యులు ఆదివారం రూ.5,000/- ఆర్థిక సహాయం చేశారు. ఇప్పటివరకు మన ఊరి ఆరోగ్య వికాసం కమిటి తరఫున రూ.10,000/-, బెజవాడ వెంకట్ రూ.10,000/-, డా.భవాని రూ.5,000/-, చింతల వీరాస్వామి రూ.500/-, జి.నాగేశ్వరరావు రూ.500/- ఆర్థిక సహాయం చేశారని, దాతల సహకారంతో మరికొంత ఆర్థిక సహాయం కొరకు ప్రయత్నం చేస్తున్నామనీ మన ఊరి ఆరోగ్య వికాసం కమిటి అధ్యక్షుడు కట్టా రవి కుమార్ తెలియజేశార. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, పాల్గొన్నారు.

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.01.04.2025

# సంపాదకీయం

## మహా విపత్తు

భూకంపం మనిషి జ్ఞానాన్ని పరిహసించే ప్రకృతి విపత్తు. 'మానవ అహంకారం ప్రపంచాన్ని త్యాగం చేస్తుందా? ఆడంబరమైన గృహాల పట్ల దాని కోరికను తీర్చుకోడానికి? బట్టతలలా వున్న ఆ గోళాన్ని సుదూర అంతరిక్షం చూస్తుందా? ఇప్పుడు ఆ భూమాత చెప్పేది నాకు వినబడుతోంది/ నన్ను ఒకప్పుడు భూమి అని పిలిచేవారు/ కానీ ఇప్పుడు, ఆనందం లేకుండా ఏడుస్తున్నాను/ చెట్లు లేని గోళం ఇకపై భూమి కాదు' అంటారు కవి గర్విట్. మయన్మార్, థారులాండ్‌ను శుక్రవారం రెండు భారీ భూకంపాలు వణికించాయి. శనివారం మరోసారి భూప్రకంపనలు రావడంతో ప్రజలు భీతిల్లారు. రిక్టార్ స్కేల్ మీద ఈ భూకంపాల తీవ్రత 7.7, 6.8గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. ఈ పెను విపత్తులో మృతుల సంఖ్య పదివేలు దాటే అవకాశం వుందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం సంభవించడంతోపాటు, వందల సంఖ్యలో భారీ భవనాలు, ప్రార్థనాలయాలు, సాధువుల మఠాలు పేకమేడల్లా కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకుని అనేకమంది విలవిల్లాడుతున్నారు. రెండు దేశాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు అత్యయిక పరిస్థితిని ప్రకటించాయి. మయన్మార్‌లోని మాండలే నగరంలో అత్యధిక ప్రాణనష్టం సంభవించగా, ఐకానిక్ అవ బ్రిడ్జ పక్కనే వున్న ఇర్రవడ్డి నదిలో కూలిపోయింది. మయన్మార్‌లో 1946 తర్వాత ఇదే అతి తీవ్రమైన భూకంపం. ఈ ప్రభావం భారత్‌తో పాటు చైనా, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ కనిపించింది.

'భూకంపాలు ప్రజలను చంపవు భవనాలు చంపుతాయి' అంటాడు జపాన్‌కు చెందిన ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ షిగేరు బాన్. ప్రకృతిని మనం గౌరవించనంత కాలం ఇలాంటి వైపరీత్యాలు తప్పవు. భూ వైజ్ఞానిక పరిశోధనల ప్రకారం.. టిబెట్ పీఠభూమి ప్రాంతంలో సంక్లిష్టమైన టెక్టానిక్ పలకలపై వున్నందున మయన్మార్‌కు భూకంప ముప్పు ఎక్కువ. ఇక్కడి టెక్టానిక్ పలకలు ఏటా 0.7 అంగుళాల చొప్పున పరస్పర వ్యతిరేక దిశలో కదులుతున్నాయి. ఫలితంగా పుట్టుకొచ్చే ఒత్తిడి భూకంపాలుగా మారుతుంటుంది. ఇక్కడ దశాబ్దానికొక్క భారీ భూకంపం నమోదవుతోంది. అయితే సహజమైన ఈ కారణాలతో పాటు మానవ కార్యకలాపాలు కూడా భూలోపలి పొరలపై తీవ్రమైన ఒత్తిడి రాజేసి ప్రకంపనలకు కారణమవుతున్నాయని భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారీ నీటి నిల్వ ప్రాజెక్టులు, గనుల తవ్వకాలతో పాటు నానాటికీ పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, భూతాపం, అడవుల విధ్వంసం, నాగరికత పేరిట నిర్మిస్తున్న ఆకాశహర్మ్యాలు ప్రకృతి వినాశనానికి కారణమౌతున్నాయి. సముద్ర మట్టాలు పెరగడానికి, భూమి లోపలి పొరలను బలహీనపర్చడానికి దారితీసే ముప్పును వేగవంతం చేస్తున్నాయి. బలహీనమైన కట్టడాలు, బహుళ అంతస్తుల భవనాలు ఈ ముప్పు నుంచి బయటపడే మార్గాలను మూసేస్తున్నాయి.

'భూమాతకు గర్భశోక భారం భూకంపం' అంటారో కవి. ప్రకృతి వైపరీత్యాల నుంచి బయటపడటానికి సంసిద్ధత కీలకం. అటువంటి శోకభారాన్ని అనుభవిస్తోన్న మయన్మార్ ప్రజలకు 'మనమందరం ఒక తాటిపై నిలబడి, ఈ విలయాన్నుంచి బయటపడి భవిష్యత్తును పునర్నిర్మించుకోవాల్సి వుందని' ఆ దేశ ప్రధాని విన్ పిలుపునిచ్చారు. సాయపడే ప్రతి చేయి, ప్రతి చిన్న కార్యాచరణ కూడా ఈ సమయంలో ఎంతో విలువైనవి. ప్రపంచమంతా తమ ఔదార్యం చూపాల్సిన సమయమిది. వయనాడ్ విలయం కేరళను కుదిపేసినప్పుడు ఆ ప్రభుత్వం చేపట్టిన అత్యవసర చర్యలతో పాటు%ొా% ప్రపంచవ్యాప్తంగా మేమున్నామంటూ ఆపన్న హస్తం అందించారు. అదే ఓదార్పు, అలాంటి భరోసా నేడు మయన్మార్‌కు అవసరం. ప్రకృతి వైపరీత్యాలను మనం ఆపలేము. కానీ, జ్ఞానంతో మనల్ని మనం ఆయుధం చేసుకోవచ్చు. తగినంత సంసిద్ధత వుంటే చాలామంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదు. మయన్మార్‌కు గతంలో భూకంపాలను చవిచూసిన చరిత్ర వున్నప్పటికీ, తగిన సంసిద్ధత లేకపోవడం, పేలవమైన నిర్మాణాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, తగినంత అవగాహన లేకపోవడం కూడా ఇంత భారీ నష్టానికి కారణమైంది. స్థానిక ప్రభుత్వం అంతర్జాతీయ సమాజం సహకారంతో మయన్మార్‌ను పునర్మిర్మించాలి. ప్రకృతి మళ్లీ దాడి చేసినప్పుడు ప్రజలను రక్షించగల సామర్థ్యం, సంసిద్ధతను మయన్మార్ ఏర్పరచుకోవాలి.

## మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..



కావలి పలనాడు జ్యోతి రంజాన్ పర్వదినం సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి పట్టణం వైకుంఠపురం మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని,ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసం. ముస్లిం సోదరులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు. అల్లా మీకు శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలి. ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని కావలి నియోజక వర్గంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఎల్లవేళలా కట్టుబడి ఉన్నాం..నాగెలుపులో అండగానిలిచినకావలినియోజకవర్గ ముంస్లి సోదరులకు కృతజ్ఞతలు

## పాస్టర్ హంతకులను శిక్షించాలని ర్యాలీ

మార్కాపురం :పలనాడు జ్యోతి: పాస్టర్ 'ప్రవీణ్ పగడాల'ను హతమార్చిన దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరుతూ మార్కాపురం పట్టణంలో శనివారం శాంతి ప్రదర్శన జరిగింది. మార్కాపురం డివిజన్ పాస్టర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కాలేజీ రోడ్డులోని తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చ్ నుంచి పట్టణ పురవీధుల మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ప్రదర్శన సాగింది. కోర్టు సెంటరులో కొద్దిసేపు మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాలది ముమ్మాటికీ హత్యేనన్నారు. నిందితులు తప్పించుకోవడానికి వీల్లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు నందిగం ఫ్రాంక్లిన్, పట్టణ అధ్యక్షులు పులుకూరి ఆంద్రూస్, పాస్టర్లు డాక్టర్ మంచా ఏలియా, పులుకూరి అమృతేజ్, నిరీక్షణ, పాస్టర్ విజరు భాస్కర్, 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి, 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ విజయకుమారి, ఆమె కుమారుడు ఉత్తంకుమార్, ఆనంద్ ఎలీషా, జోనాతాను, అబ్రహాం, విలియం, ప్రభాకర్, ఆదాం, సంద్రపాటి కాలేబు, చాట్ల డేనియల్, రూబేను, లిడియమ్మలతో పాటు పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.




## పాటలు రాయాలన్నదే ఆశయం!



ఆమె తెలుగు చదువుతుంది... గుండ్రటి అక్షరాలు రాస్తుంది. అయితే ఏంటీ... అంటారా? ఆమె తెలుగమ్మాయి కాదు. అమెరికన్. పేరు బ్రీ. తెలుగు భాషను అభ్యసించే విధానం చూస్తే తెలుగు పండితులకు కూడా అబ్బురం అనిపిస్తుంది. వ్యాకరణం మీద ఇపుడిప్పుడే పట్టు సంపాదిస్తోంది. తెంగ్లీషు అంటే కోప్పడే 'బ్రీ'కి భాష ఎంత ఇష్టమంటే.. తన స్మార్ట్‌ఫోన్‌లో తన అమ్మ పేరును 'అమ్మ' అని సేవ్ చేసుకుంది. ఇటీవలే హైదరాబాద్‌కి వచ్చిన బ్రీని 'నవ్య' పలకరించింది. భారతదేశానికి మొదటిసారి రావటమిదే. మాది అమెరికాలోని ఇండియానా రాష్ట్రం. కేవలం తెలుగు ప్రజల మధ్య కొన్నాళ్లు ఉండాలనే హైదరాబాద్‌కు వచ్చా. మొన్నీ మధ్య పుస్తకావిష్కరణ సభతో పాటు రవీంద్రభారతికి వెళ్లా. నవచేతన బుక్ హౌస్‌కు వెళ్లి అక్కడ అక్బర్ బీర్బల్, పరమానంద శిష్యుల కథలు పుస్తకాలు కొన్నా. ఇక్కడికి వచ్చాక ధైర్యంగా తెలుగు మాట్లాడుతున్నా. భాష గురించి చాలా విషయాలు తెలుసుకుంటున్నా.

అలా తెలుగుభాష పరిచయం.. అమీర్‌ఖాన్ 'దంగల్' సినిమా 2018లో చూశా. ఆ తర్వాత ఇండియన్ లాంగ్వేజ్ సినిమాల నోటిఫికేషన్స్ చాలా వచ్చాయి. అలా ప్రథమంగా 'రాజా ది గ్రేట్' తెలుగు చిత్రాన్ని చూశా. ఎందుకో తెలీదుకానీ.. హిందీ భాష కంటే తెలుగు భాష నా మనసుకు నచ్చింది. తెలుగు భాష గురించి వెతికా. తెలుగు చిత్రాలు చూడటం ప్రారంభించా. పవన్‌కళ్యాణ్, మహేష‌బాబు, సాయి పల్లవి.. ఇలా కొందరి పేర్లు పలకడం నేర్చుకున్నా. ఇటీవలే 'చార్లీ 777' సినిమా హాల్లో చూశా.

చిన్నపిల్లోడే స్ఫూర్తి! ఆన్‌లైన్‌లో తెలుగు ఆడియోలు వినేదాన్ని. లాంగ్వేజ్ ట్రైనింగ్ ఫోరమ్స్‌లో ప్రశ్నలు అడిగేదాన్ని. తెలుగువాళ్లను పరిచయం చేసుకోవటానికి వారాంతాల్లో బయటికి వెళ్లేదాన్ని. తెలుగు వారితో మాట్లాడాలని తహతహలాడేదాన్ని. అచ్చులు, హల్లులు బాగా వచ్చు అనుకున్నాక.. మళ్లీ అడిగితే మర్చిపోయేదాన్ని. దీంతో కొన్నాళ్లు తెలుగుకి దూరంగా ఉన్నా. మా అక్క 2020 డిసెంబరులో చనిపోయింది. ఆ కష్టకాలంలో తెలుగు నేర్చుకోవటం మళ్లీ ఆరంభించా. కష్టంగా అనిపించేది. భాష నేర్చుకుంటుంటే ఉపశమనం కలిగినట్లుండేది. ఓ రోజు ఫ్రెండ్ ఇంటికి వెళ్లా. మూడో తరగతి చదివే తన కొడుకు జపనీస్, అరబిక్ భాషల్ని వేలి గుర్తులను పెట్టుకుంటూ నేర్చుకుంటున్నాడు. అది చూశాక నాలో స్ఫూర్తి రగిలింది. ఆ టెక్నిక్‌తోనే ఒకే రోజు ఒకటి నుంచి వంద వరకూ నేర్చేసుకున్నా. అందంగా రాయటం సాధన చేశా. గుణింతాలు నేర్చుకున్నాక.. పరిసరాల్లో కనిపించే వన్నీ తెలుగులో రాసుకునేదాన్ని. తెలుగులోనే మాట్లాడేదాన్ని. రోజుకు ఐదు గంటలు రాయటం, చదవటం సాధన చేసేదాన్ని. కొత్త పదం నేర్చుకుంటుంటే.. ప్రతిరోజూ కొత్త అనుభూతి. కొన్ని వేమన పద్యాలు, గాయత్రీ మంత్రం కంఠోపాఠంగా నేర్చుకున్నాక సిలికాన్ ఆంధ్ర మనబడి వాళ్లను కలిశా. అక్కడ వ్యాకరణం గురించి తెలుసుకున్నా. పాటలు రాయాలన్నదే ఆశయం!అలా రాయటం చిరాకు! ఒక్కసారి కొత్తపదం వింటే ఇట్టే గుర్తుండిపోతుంది. ప్రతి పదం తెలుగులో రాయాలని, తెలుగులోనే మాట్లాడాలనే ఇష్టం. అందుకే పెన్నును 'కలం' అని మాత్రమే అంటా. ఈస్ట్, వెస్ట్ అని ఇంగ్లీష్‌లో మాట్లాడను. 'తూర్పు, పడమర' అనే అంటా. ఏదో నేర్చుకున్నానంటే.. నేర్చుకున్నాను అనే బాపతి కాకుండా భాష విషయంలో పక్కాగా ఉంటా. తెంగ్లీష్ రాయడమంటే చిరాకు, అసహనం కూడా. ఎందుకంటే ఇంగ్లీష్‌లో 'పదాలు' అని రాస్తే.. దాన్ని 'పదాలు' అని చదవాలా? లేక 'పాదాలు' అని చదవాలా? తలకట్టు, దీర్ఘము.. మారినా అర్థమే మారుతుంది కదా! ఇలా రాస్తే భాష దెబ్బతింటుంది కాబట్టే పొరబాటున కూడా ఫోన్‌లో తెంగ్లీష్ చాట్ చేయను. తెలుగులోనే రాస్తా.

తెలుగు నేర్చుకునేందుకు ఆన్‌లైన్ గేమ్స్...ఇండియానాలో తెలుగు ప్రజలు తక్కువ. అందుకే విన్న వెంటనే వెంటనే అర్థం చేసుకోవటం, వేగంగా మాట్లాడటం రాదు. ఈ సమస్యలను త్వరలో అధిగమిస్తా. తెలుగు నేర్చుకోవడానికి.. నేను పడిన ఇబ్బందులు మరెవరూ పడకూడదు. తెలుగు అక్షరాల ను సులువుగా గుర్తుపట్టడానికి డిజైన్స్, కొండ గుర్తులు, టిప్స్ చేశా. వీటితో ఓ మెటీరియల్ తయారు చేస్తున్నా. ప్రొటోటైప్ వర్క్ చేస్తున్నా. శబ్దం సాయంతో భాష నేర్చుకునే ఆన్‌లైన్ గేమ్స్ కూడా తయారు చేస్తున్నా. కోడింగ్ కూడా వచ్చు. అమెరికాలో ఐటీ వాళ్లకు పాఠాలు చెప్పా. కొన్ని సంగీత పరికరాలపై పట్టుంది. ఆ సంగీతజ్ఞానం వల్ల అచ్చులు, హల్లులు, విభక్తులను.. పాటలా హమ్ చేస్తూ గుర్తు పెట్టుకుంటా. రష్యన్ భాష రాయటం, కాస్త మాట్లాడటం వచ్చు. భాష నేర్చుకోవడమంటే ఆ ప్రాంతం సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవటం కూడా. నా వరకొస్తే తెలుగు నేర్చుకోవటానికి 'ద ఇన్‌టెన్సివ్ కోర్స్ ఆఫ్ తెలుగు లాంగ్వేజ్' పుస్తకం చాలా ఉపయోగ పడింది. హైదరాబాద్‌కి మళ్లీ వచ్చి.. స్క్రిప్ట్ రైటింగ్‌లో చేరతా. ఒక్క ఇంగ్లీష్‌పదం లేకుండా తెలుగు మాట్లాడాలి.చివరగా.. తెలుగు సినిమాలకు పాటలు రాయాలనేదే నా ఆశయం.



# కరివేపాకు చికెన్



కావలసినవి: చికెన్ – అరకిలో, ఉల్లిపాయ – ఒకటి, అల్లం – అంగుళం ముక్క, వెల్లుల్లి – నాలుగు రెబ్బలు, పచ్చిమిర్చి – రెండు, ధనియాల పొడి – ఒక టేబుల్‌స్పూన్, పసుపు – ఒక టీస్పూన్, ఉప్పు – రుచికి తగినంత, కొత్తిమీర – ఒక కట్ట, నూనె – సరిపడా.

మసాలా కోసం: కరివేపాకు – నాలుగు కట్టలు, దాల్చిన చెక్క – అంగుళం, అనాసపువ్వు – ఒకటి, యాలకులు – రెండు, సోంపు – రెండు టీస్పూన్లు, ఎండుమిర్చి – రెండు, మిరియాలు – ఒక టీస్పూన్.

తయారీ విధానం: ముందుగా చికెన్‌ను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కాస్త వేడి అయ్యాక కరివేపాకు, దాల్చినచెక్క, అనాస పువ్వు, యాలకులు, సోంపు, ఎండుమిర్చి, మిరియాలు వేసి డ్రై రోస్ట్ చేసుకోవాలి. చల్లారిన తరువాత మిక్సీలో వేసి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్‌పై మందంగా ఉన్న పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక అల్లం, వెల్లుల్లి వేసి వేగించాలి. తరువాత ఉల్లిపాయలు వేయాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత పచ్చిమిర్చి, పసుపు, చికెన్ వేసి కలుపుకోవాలి. చికెన్ ముక్కలు కాస్త ఉడికిన తరువాత రెడీ చేసి పెట్టుకున్న కరివేపాకు మసాల, ధనియాల పొడి వేసి కలుపుకోవాలి. తగినంత ఉప్పు వేసి చికెన్ ముక్కలు బాగా ఫ్రై చేసుకోవాలి. ఒకవేళ మసాల పాన్ అడుగుభాగంలో మాడిపోతున్నట్లయితే కొద్దిగా నీళ్లు పోసుకోవచ్చు. మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. చివరగా కొత్తిమీర వేసి సర్వ్ చేసుకోవాలి.

## బ్యాంబూ షూట్స్ చికెన్

బ్యాంబూ షూట్స్ చికెన్ కావలసినవి: చికెన్ – ఒకకిలో, టొమాటోలు – రెండు, వెల్లుల్లి – ఐదు రెబ్బలు, అల్లం – రెండు అంగుళాల ముక్క, పచ్చిమిర్చి – ఎనిమిది, బ్యాంబూ షూట్స్ – అర కప్పు ముక్కలు, క్యాబేజీ తురుము – అరకప్పు, ఉల్లిపాయ – ఒకటి, ఉప్పు – రుచికి తగినంత.

తయారీ విధానం: ముందుగా చికెన్‌ను శుభ్రంగా కడిగి నీళ్లు లేకుండా వంచి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాత్రను పెట్టి అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి వేగించాలి. తరువాత క్యాబేజీ తురుము, బ్యాంబూ షూట్స్ వేసి కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. మూత పెట్టి కాసేపు ఉడికించాలి. క్యాబేజీ ఉడికిన తరువాత చికెన్ ముక్కలు, టొమాటో ముక్కలు వేసి కలియబెట్టుకోవాలి. కొద్దిగా నీళ్లు పోసి మూత పెట్టి చిన్న మంటపై చికెన్ మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరగా గుండ్రంగా తరిగిన ఉల్లిపాయలు, కొన్ని బ్యాంబూ షూట్స్ ముక్కలతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి.

# ఆయుష్

## బాడీ షేమింగ్‌కు 'Brest Size' ఒక కారణమా?




ఒక వయసు వచ్చినప్పటి నుండి పెళ్ళి పిల్లలు పుట్టి మధ్యవయసు దాటే వరకు ఆడవాళు లోలోపల ఎక్కువగా బాధపడుతున్న అంశాలలో ముఖ్యమైనది వారి వక్షోజాల పరిమాణం(Brest Size) గురించి అనే విషయం తెలిస్తే ఆశ్చర్యం వేసినా ఇదే ముమ్మాటికీ నిజం. ప్రపంచ దేశాలలో అన్ని చోట్లా మహిళలు(%ఔశీఎవఅం%) ఈ వక్షోజాల పరిమాణం అనే అంశం గురించి సతమతమవుతున్నారు. వక్షోజాల పరిమాణం మరీ పెద్దగా ఉండటం కొందరి సమస్య అయితే, చాలా చిన్న పరిమాణం కలిగి ఉండి ఆత్మన్యూనతా భావానికి లోనయ్యేవాళ్ళు మరికొందరు. ARU యూనివర్సిటీ ప్రొఫెసర్ వీరెన్ స్వామి నిర్వహించిన ఒక సర్వేలో 40 దేశాల నుండి సుమారు 18,500 మంది మహిళలు పాల్గొన్నారు. వీళ్ళలో 48% మహిళలు ప్రస్తుతం తమకు ఉన్న పరిమాణం కంటే పెద్ద పరిమాణం వక్షోజాలు ఉంటే బాగుంటుందనే విషయాన్ని తెలిపారు. 23% మహిళలు చాలా చిన్న పరిమాణం వక్షోజాలు కలిగిఉన్నట్టు తెలిపారు, కేవలం 29% మహిళలు మాత్రమే తమ వక్షోజాల విషయంలో సంతృప్తిగా ఉన్నట్టు సర్వేలో నమోదు చేశారు. ఈ సర్వే మొత్తం 34 సంవత్సరాల నిర్ణీత వయసు కలిగిన మహిళల ద్వారా జరిగింది. వక్షోజాల పరిమాణం విషయంలో అసంతృప్తిగా ఉన్న మహిళలు వక్షోజాలను పరిశీలించుకునే అవకాశం తక్కువ ఉంటుంది. వక్షోజాలను అప్పుడప్పుడు శ్రద్ధగా పరిశీలించుకోకపోతే మహిళల్లో పెద్ద సమస్యగా చెప్పుకునే బ్రెస్ట్ క్యాన్సర్(Brest Cancer) ను గుర్తించడం కష్టమవుతుంది. ఈ నిర్లక్ష్యం వల్ల చాలామంది మహిళలు ఒక స్టేజి దాటిపోయిన తరువాత వైద్యుల(Doctors) దగ్గరే ఈ సమస్యను తెలుసుకోగలుగుతున్నారు.

ఇకపోతే వక్షోజాల పరిమాణం మీద అసంతృప్తిగా ఉన్న మహిళలు పర్సనల్ లైఫ్ విషయంలో కూడా అసంతృప్తిగా ఉన్నట్టు చెప్పడం బాధాకరమైన విషయం. వక్షోజాల పరిమాణం పెద్దగా ఉన్నా లేదా చిన్నగా ఉన్నా చుట్టూ ఉన్నవారినుండి బాడీ షేమింగ సమస్యను ఎదుర్కొంటూ ఉంటారు. ఈ బాడీ షేమింగ్ మహిళలను ఒత్తిడి లోకి నెడుతుంది. కొందరు దీనివల్ల యాంగ్జిటికి లోనవుతుంటారు. మంచి బట్టలు వేసుకోవడం దగ్గర నుండి, నలుగురిలో కలవడం వరకు అన్ని విషయాల్లో భయపడుతూ ఉంటారు. ఈ విషయం గురించి అతిగా ఆలోచిస్తూ జీవితానికి సంబంధించిన ఇతర విషయాల్లో సరిగ్గా దృష్టి పెట్టలేకపోవడం చాలామంది చేసే పొరపాటు. అన్నిటికంటే ముఖ్యంగా జీవిత భాగస్వామి తమపట్ల ప్రేమ, ఆప్యాయత చూపిస్తూ దగ్గరగా ఉండాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. కానీ అసంతృప్తిగా ఉన్న వక్షోజాల పరిమాణం వల్ల జీవితభాగస్వామి ఆసక్తి చూపించకపోవడం, దగ్గరకు తీసుకోకపోవడం, ఇతరులను చూపించి పోల్చడం, ఎగతాళి చేసి మాట్లాడటం వంటివి చేస్తుంటారు. వీటన్నిటివల్ల మహిళలు బయటకు చెప్పుకోలేని ఒత్తిడిని మోస్తూ ఉంటారు.

ఈ సమస్యను చాలావరకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అధిగమించవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వుపదార్థాలు, పాలు, పండ్లు, కండరాల పెరుగుదలకు తోడ్పడే గుడ్లు, డ్రై ఫ్రూట్స్ మొదలైనవి ఆహారంలో భాగం చేసుకుంటే ఈ వక్షోజాల అసంతృప్తి నుండి బయటపడచ్చు. అంతేకాకుండా ఫిజిషియన్స్ సూచించే కొన్నిరకాల వ్యాయామాలు చెయ్యడం వల్ల పరిమాణాన్ని పెంచుకోవడం, జారినట్టుగా ఉండే వక్షోజాలను బిగుతుగా మార్చుకోవడం సాధ్యమవుతుంది.

## ఫాస్టింగ్ మిస్టేక్స్




ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ చేస్తున్నా కొంతమంది బరువు తగ్గరు. ఇలా జరగడానికి మనం అనుసరిస్తున్న ఫాస్టింగ్‌లో లోపాలు ఉండడమే కారణం. వాటిని సరిదిద్దుకుంటే ఫలితం కనిపిస్తుంది.

పాల ఉత్పత్తులు: కొంతమందికి పాల ఉత్పత్తుల ఇంటాలరెన్స్ ఉంటుంది. దాంతో వాళ్ల శరీరాలు ఇన్‌ఫ్లమేషన్‌కు గురై, కార్టిసాల్ పెరిగిపోతుంది. ఇది అధిక బరువు తగ్గడానికి అవరోధంగా మారుతుంది. ఈ ఇబ్బంది తొలగాలంటే ఫాస్టింగ్‌లో పాల ఉత్పత్తులను కూడా చేర్చి, కనీసం నెల రోజుల పాటు వాటి జోలికి వెళ్లకుండా ఉండాలి. ఆ నెల రోజుల్లో బరువు తగ్గుతున్నట్టు గమనిస్తే, అదే తరహా ఫాస్టింగ్‌ను కొనసాగించాలి.

మధ్యలోనే వదిలేయడం: తక్కువ క్యాలరీలతో రోజంతా గడపవలసి ఉంటుంది కాబట్టి ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ ఎక్కువ రోజులు కొనసాగించడం ఎవరికైనా కష్టమే! అయితే ఉపవాసం వల్ల చీకాకు, కోపం పెరుగుతున్నా, నీరసం ఆవరిస్తున్నా వారం రోజుల్లోనే ఉపవాసానికి స్వస్థి చెప్పేయాలి అనిపిస్తుంది. నిజానికి సరైన ఉపవాస విధానాన్ని ఎంచుకుంటే ఇలాంటి ఇబ్బందులేవీ ఉండవు. కాబట్టి డైటీషియన్ సూచనలు, సలహాలు పాటిస్తూ ఆకలిని అదుపులో ఉంచే ఆహారంతో ఉపవాసం కొనసాగించాలి.కొవ్వు భయం: మన శరీరాలు ఆరోగ్యకరమైన కొవ్వుల మీదే ఆధారపడతాయి. మన కాలేయం కొవ్వును కీటోన్లుగా విడగొడుతుంది. వీటితో మన శరీరానికి అవసరమైన శక్తి సమకూరుతుంది.

# ఓం అంతర్యామి

## మార్పును ఆహ్వానిద్దాం!



మరో కొత్త సంవత్సరం వచ్చింది. మరి మిమ్మల్నీ, మీ జీవితాన్నీ మీరు కోరుకొనే విధంగా, మీకు కావలసిన విధంగా... అంటే 'కొత్త'గా మలచుకోవాలని అనుకుంటున్నారా? ఆ అవసరం ఉందనుకుంటున్నారా? ఆ కోరిక ఉంటే... ఒక శక్తిమంతమైన ప్రక్రియను అనుసరించాలి. ఎటువంటి బాహ్య పరిస్థితినైనా ఎదుర్కోగలిగే గొప్ప అంతర్గత శక్తిని ఆ ప్రక్రియ మీకు అందిస్తుంది. నిజానికి ఈ జీవితమే ఒక ప్రక్రియ. దీనిలో తనకంటూ ఒక వ్యక్తిత్వాన్నీ, ఒక నిర్దిష్టమైన ప్రతిరూపాన్నీ ప్రతి మనిషీ సృష్టించుకుంటాడు. అలా సృష్టించుకొనే ఆ ప్రక్రియకు వాస్తవికతతో చాలా సందర్భాల్లో సంబంధం ఉండదు. అలాగే ఆ ప్రతిరూపానికీ. మీ అంతర్గత స్వభావానికీ కూడా సంబంధం ఉండదు. అది చాలా సార్లు మీకు తెలియకుండానే మీరు సృష్టించుకున్న ఒక ప్రతిరూపం. చాలా కొద్దిమంది మనుషులు మాత్రమే తమ ప్రతిరూపాన్ని చేతనాత్మకంగా తమ ప్రతిరూపాన్ని సృష్టించుకుంటారు. మిగిలినవారు అచేతనంగా, తమతమ బాహ్యపరిస్థితుల రీత్యా, తమతమ ధోరణులను రీత్యా దాన్ని తయారు చేసుకుంటారు. అయితే, మనం ఈ ప్రతిరూపాన్ని పూర్తి స్పృహతో, మనకు కావలసినట్టు, మనం ఎలా ఉండాలనుకుంటున్నామో అలా... ఎందుకు సృష్టించుకోకూడదు? మీకు తగిన తెలివి తేటలు ఉంటే, మీరు తగినంత చేతనతో ఉంటే... మీ ప్రతిరూపాన్ని మీకు ఎలా కావాలంటే అలా... అంటే పూర్తిగా ఒక కొత్త ప్రతిరూపాన్ని సృష్టించుకోవచ్చు. ఇది పూర్తిగా సాధ్యమే! కానీ దీని కోసం మీరు 'పాత'ను వదిలెయ్యడానికి సిద్ధంగా ఉండాలి. కొత్తదనాన్ని ఆహ్వానించినప్పుడు ఇది తప్పనిసరి. నిజంగా మీరు ఎవరో, మీరు ఎలా మారాలనుకుంటున్నారో, ప్రపంచానికి మీరు ఎలా కనిపించాలనుకుంటున్నారో ఆలోచించండి. లోకం ముందు నటించకండి. మీ అంతర్గత స్వభావం ఎలాంటిదో దానికి దగ్గరగా మీ ప్రతిరూపాన్ని సృష్టించుకోండి. మరి ఆ ప్రతిరూపం ఎలా ఉండాలనుకుంటున్నారు? అది చుట్టూ ఉన్నవారితో సామరస్యంగా, తక్కువ సంఘర్షణతో ఉండే ఒక రూపం. మన అంతర్గత స్వభావం ఎలాంటిది? అది నిశ్శబ్దంగా ఉంటుంది. కానీ చాలా శక్తిమంతమైనది. మన ఆలోచనలకూ, ఊహలకు తగిన శక్తి ఉంటే, ఆ శక్తిని సక్రమంగా వినియోగించుకుంటే అవి మన కర్మబంధనాలను సైతం తెంచగలవు. మీరు కొత్తగా మారాలంటే... మీలో ఉన్న స్థూలమైన అంశాలను, అంటే మీ పరిమితులను తొలగించుకోవాలి. మీ కొత్త ప్రతిరూపం ఎలా ఉండాలో ఆలోచించుకోండి. మీ ఆలోచనలూ, భావేద్వేగాల ప్రాథమిక స్వభావం ఎలా ఉండాలో నిర్ణయించుకోండి. అది మునుపటికంటే మెరుగైనదా? కాదా? అని పరిశీలించుకోండి. మీరు కోరుకొనే కొత్తదనం పాతదానికన్నా ప్రమాదంగా ఉంటే ప్రయోజనం లేదు. అందుకే నిర్ణయం తీసుకోవడానికి ముందు అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకోండి. అందుకోసం ప్రశాంతమైన సమయాన్ని ఎంచుకోండి. విశ్రాంతిగా కూర్చోండి. మీలో మీరు కోరుకుంటున్న మార్పులేమిటో గుర్తుచేసుకోండి. ఒక సరికొత్త వ్యక్తిని ఊహించుకోండి. ఆ కొత్త ప్రతిరూపం ఎక్కువ మానవత్వంతో, ఎక్కువ సమర్థతతో, మరింత ఎక్కువ ప్రేమపూరితంగా ఉందా? అనేది చూడండి. మీరు కోరుకున్న కొత్తదనం దానిలో కనిపిస్తే ఆ ఊహను మరింత బలోపేతం చేయండి. మీలో సజీవం చేయండి. ఆ కొత్తదనం మీ ఆలోచనల, భావోద్వేగాల, మీరు చేయగలిగే పనుల పరిమితులను దాటేదిగా ఉండాలి. అలాంటి మార్పుతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభిద్దాం.కరోనా మహమ్మారి దేశమంతటా వ్యాపించడంతో, మనం ఇప్పుడు సంధి కాలంలో ఉన్నాం. మహమ్మారి తరువాత, ఈ దేశ నిర్మాణం కోసం మన కార్యాచరణ ఏకాగ్రతతో, ఉద్ధృతంగా ఉండాలి.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా... తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
మంగళవారం.01.04.2025

# డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కి ముఖ్యమంత్రి ఉగాది పురస్కారం అందజేత

అమరావతి పలనాడు జ్యోతి అఖిల భారత పం చాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత కొన్నేళ్లుగా జాస్తి చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఏపీ ప్రభుత్వం ఆయనను సన్మానించి కృష్ణవేణి తల్లి షీల్డును బహుకరించింది. గతంలో 2017 వ సంవత్సరంలో కూడా ఉగాది పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు, ముఖ్యమంత్రి నుంచి అందుకున్నారు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్,ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ఏవి రాజమౌళి ఎమ్మెల్యేలు, చైర్మన్లు ఉన్నారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శ్రీ విశ్వా వసు ఉగాది పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపి శ్రీ వెంకటేశ్వర స్వామి షీల్డ్ ని బహూకరించారు పల్నాడు జిల్లా అమరావతి మండల పరిధిలోని పెద మద్దూరు గ్రామానికి చెందిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకు ఉగాది పర్వదినం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారం లభించటంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌ తుంది. అఖిల భారత పంచాయతీ పరిషత్ (దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులుగా, అమరావతి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారుగా,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి గుంటూరు బ్రాంచ్ పాట్రన్ గా సామాజిక సేవారంగంలో ఉన్నతమైన సేవలను అందిస్తూ అమరావతి ప్రాంత అభివృద్ధికి తోడ్పా టు నందిస్తూ ఇతర దేశాల్లో కూడా అమరావతి గురించి ప్రచారాన్ని నిర్వహించారు రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో గ్రామపంచాయతీలు స్థానిక సంస్థల బలేపేతం అయ్యేవిధంగా స్థానిక సంస్థలకు నిధులు విధులు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపారు అనేక రాష్ట్రాల్లో పర్యటించారు సర్పంచులను చైతన్య పరిచారు దిల్లీ కి అనేక పర్యాయములు వెళ్లి ఆంధ్రప్రదేశ్ లో నూతన కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ కార్యాలయం ఏర్పాటు కోసం ఆ శాఖ కేంద్ర మంత్రులను కార్యదర్శులను అధికారులను వ్యక్తిగతంగా కలిసి కృషి చేశారు, రాజధాని అమరావతి లోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉండాలని కేంద్ర ప్రభుత్వంతో ప్రధాని కార్యాలయంతో లేఖల ద్వారా సంప్రదింపులు జరిపారు అనేక సాంస్కృతిక సంస్థల కార్యక్రమాలకు హాజరవుతూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు దేశ విదేశాల్లో ఉన్న అమరావతి బౌద్ధ శిల్ప సంపదను తిరిగి అమరావతికి తీసుకువచ్చే దానికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నారు రాష్ట్రంలో ఎన్నో చారిత్రక



ప్రాంతాల అభివృద్ధి కోసం లేపాక్షి,గండికోట అమరావతి,శాలిగుండం, శంకరం, గుంటుపల్లి, నాగార్జునకొండ తదితర చారిత్రక ప్రాంతాలకు యునెస్కో గుర్తింపు కోసం ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న వీరాంజనేయులుకు ఉగాది పురస్కారంలభించటంపై పెదమద్దూరు గ్రామస్తులు, పలువు రురాజకీయనేతలు,సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు గతంలో కూడా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అవార్డులు అందుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజ నేయులు మాట్లాడుతూ భవిష్యత్లో కూడా తన వంతుగా రాష్ట్ర జాతీయ స్థాయిలో సామాజిక సేవ కొనసాగిస్తానని తెలిపారు ఇంత ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నేను చేసిన సేవలను గుర్తించి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్, అవనిగడ్డ శాసనసభ్యులు రాష్ట్ర ఎథిక్స్ కమిటీ చైర్మన్ మాజీ మంత్రివర్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర చైర్మన్ లు పొడపాటి తేజస్విని, గుమ్మడి గోపాలకృష్ణ ఇతర కమిటీ సభ్యులకు, సీఈఓ ఆర్ మల్లికార్జున రావు కు కృతజ్ఞతలు తెలిపారు

# భక్తిశ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు





ఉలవపాడు మార్చి 31 పలనాడు జ్యోతి ముస్లింలు పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే రంజాన్ పండుగ దీనిని ఈద్-ఉల్-ఫితర్ అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ ఇది ఒక రోజు జరుపుకునే పండుగ కాదు నెల రోజులు పాటు ఉపవాస దీక్షలు తర్వాత నోరు తీపి చేసుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ చేసుకొనే పండుగ రంజాన్ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొనిఉలవపాడు లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండువేసవిలో చిన్న పెద్ద తేడా లేకుండా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సోమవారం దీక్షలు ముగించుకున్న నేపథ్యంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ముస్లిం సోదరులు తాము సంపాదించిన నగదులో కొంత భాగాన్ని రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదవారికి దానం చేయడం గొప్ప విషయం. మనుషులంతా ఒక్కటేనని సన్మార్గంలో నడవాలని నీతి నిజాయితీగా బ్రతకాలని కురాన్ లో సూచించిందని వారి ప్రగాఢ నమ్మకం. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈద్గా వద్ద ప్రార్థనలు ప్రత్యేక నిర్వహించారు.

# సైకిల్ పై సిపిఎం జాతీయ మహాసభకు



చిత్తూరు:పలనాడు జ్యోతి: సిపిఎం 24వ ఆల్ ఇండియా మహాసభలు ఏప్రిల్ 2 నుండి 6 వరకు చెన్నైలోని మధురైలో జరగనున్నాయి. ఆరో తేదీన భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుంది. ఈ మహాసభలకు తిరుపతి నుండి మధురైకి మాజీ చిత్తూరు జిల్లా కార్యదర్శి చల్లా వెంకటయ్య, సభ్యుడు కుప్పస్వామి సైకిల్ యాత్ర చేపట్టారు. వారి యాత్ర చిత్తూరుకి చేరుకుంది. గాంధీ విగ్రహం వద్ద సిపిఎం బృందం వారిని స్వాగతించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ దేశంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడుతున్నదని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు జరిగే మహాసభలు ఈ సంవత్సరం మదురైలో జరుగుతున్నాయి.

# తిరుపతి స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి : స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి :పలనాడు జ్యోతి: స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న పనుల్లో పెండింగ్ ఉన్న వాటిని సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం స్మార్ట్ సిటీ ఎం.డి., నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 38 వ బోర్డు మీటింగ్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివఅద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఇంజనీరింగ్ చీఫ్ మరియు ఇండిపెండెంట్ డైరెక్టర్లు డా.రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ , డిల్లీ నుండి రవిచంద్ర, పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఐ ట్రిపుల్ సి ద్వారా నిరంతర పర్యవేక్షణ సాగేలా చూడాలని అన్నారు. నగరంలో సి సి కెమెరాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హెూస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు.

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా


టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది. తన ఇన్ స్టాగ్రామ్ ఫోటోలలో ప్రయోగాలతో పాటు కాలానుగుణ వస్త్రధారణలతో తన ఆసక్తిని తరచుగా ప్రదర్శిస్తుంది. తళతళా



మెరిసే దుస్తులతో ప్రతిసారీ డ్రీమ్ గాళ్ ని తలపిస్తుంది. మెరిసే గౌనులో ఈషా మరోసారి కళ్ళు తిప్పుకోనివ్వని ట్రీటిచ్చింది. ఈసారి జెన్నీ ప్యాక్ మన్ రాక్ ల నుండి ప్లాటినం గ్రే గౌనును ఎంచుకుంది. ఆమె ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రెప్డ్ స్లీవ్ తో ఆకట్టుకుంది. స్ట్రెయిట్ హెయిర్ నిగనిగల అందాలతో మెరిపించింది ఇషా. ఇషా గుప్తా టాలీవుడ్ కి సుపరిచితం. కానీ ఇక్కడ నటించేందుకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వలేదు. రామ్ చరణ్ వినయ విధేయ రామాలో హాట్ ఐటమ్ నంబర్ తో కట్టి పడేసినా ఆ తర్వాత కనిపించలేదు. 'జన్నత్' సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత అక్కడ బాగానే అవకాశాలు వస్తున్నాయి. కాలేజ్ డేస్ నుంచి సినిమాలంటే ఆసక్తి. దీంతో ఈషా మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎన్నో అందాల పోటీల్లో పాల్గొంది. ఫెమినా మిస్ ఇండియా పోటీల్లోనూ నెగ్గింది. చివరిగా బాలీవుడ్ లో నటిగా స్థిరపడింది. ప్రస్తుతం ప్రపంచ సుందరి పోటీలకు ఎంపికయ్యే మోడల్స్ కి ఇషా జీ శిక్షణను అందిస్తున్నారు. ఫెమీనా మిస్ ఇండియా జడ్జిగానూ ఇషా కు చాలా అనుభవం ఉంది. ఇటీవల బాబీ డియోల్ తో కలిసి 'ఆశ్రమ్ సీజన్ 2'లో ఈషా చివరిగా కనిపించింది. పలు భారీ చిత్రాలకు ఇషా గుప్తా సంతకాలు చేసింది. వాటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మల్లె చెండు ఒళ్లంతా చుట్టుకుని కలకలం రేపిన నటి

అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. కొత్తొక వింత పాతొక రోత! పాత సంవత్సరానికి భాయ్ చెప్పి కొత్త సంవత్సరానికి వెల్ కం చెప్పింది కన్నడ నటి రాగిణి ద్వివేది. ఉగాది ఫర్వదినాన్ని పురష్కరించుకుని ఇదిగో ఇలా కొత్తగా కొంగొత్తగా తనని తాను పరిచయం చేసుకుంది. గతాన్ని తలుచుకుని సమయాన్ని వృధా చేసేందుకు రాగిణి సిద్ధంగా లేదు. భవిష్యత్ గురించి మాత్రమే ఆలోచిస్తోంది. అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఇదిగో ఇలా మల్లె చెండును ఒంటికి చుట్టుకుని, జెరీ అంచు బంగారు వర్ణం సిల్కు చీరలో దేవతా సుందరిలా మెరిసిపోతోంది. అలా పానుపుపై జేరబడి, మల్లెలను ముంజేతికి కట్టుకుని సువాసన పీలుస్తూ, అసలు రాగిణి ఇచ్చిన ఫోజ్‌లు కుర్రకారులో కలకలం రేపుతున్నాయి. పానుపుపై బంతిపూల దండల మధ్య రాగిణి రసరమ్యంగా మెరిసిపోతోంది. ఒక కొత్త సంవత్సరం, ఒక కొత్త అధ్యాయం - దానిని ఆశ - దృఢ సంకల్పంతో స్వీకరించండి! ప్రతి సూర్యోదయం ఒక కొత్త అవకాశాన్ని తెస్తుంది - దీనిని అద్భుత ప్రారంభంగా చేసుకోండి!




# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!



మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం.. అంత ఖర్చు పెట్టి సినిమా చూసినా నిరాశపరచడం లాంటి కారణాల వల్ల థియేటర్ లో సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపట్లేదు. అందుకే ఓటీటీలకు ఎక్కువ డిమాండ్ పెరిగింది.భాషతో సంబంధం లేకుండా ఓటీటీ లో వెరైటీ కంటెంట్ ఉంటే చాలు ప్రేక్షకులు విరగబడి చూసేస్తున్నారు. వెండితెర మీద అద్భుతాలు చేయాలని అనుకున్న ఔత్సాహిక కళాకారులకు కూడా ఈ ఓటీటీల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి. అందుకే ఈమధ్య ఓటీటీల్లో మంచి మంచి కంటెంట్ సినిమాలు వస్తున్నాయి. తెలుగులోనే కాదు ఇతర భాషల సినిమాలు వెబ్ సీరీస్ లు కూడా మన ప్రేక్షకులు చూస్తున్నారు.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)